తెలుసుకొనుటకు అది చాలినంతగా మరియు అది మనము ఊహించు దానికన్నా చాలా అద్భుతముగా ఉండబోవును. కావున పెండ్లికుమార్తె యొక్క యేసు యొక్క క్రొత్త పేరు మరియు ఆ క్రొత్త పేరు ఆమెకు ప్రత్యక్షత ద్వారా అనుగ్రహించబడుతుంది. ఆ క్రొత్త పేరేమిటో ఎవరూ ఊహించుటకు సాహిసించలేరు.

సహో॥ బ్రెన్‌హాం గారు **Conjecture** అనే పదమును ఉపయోగించిరి **Webster** నిఘంటువు ప్రకారముగా దాని అర్ధమేమనగా సరైన ఆధారాలతో ఏ ఒక్కరూ కనుగొనలేకపోయారు (ఒక ఊహ). కావున నాకు ఆ యొక్క క్రొత్త పేరు తెలియును అని ఎవరైనా చెప్పినచో అతడు ఊహించుచున్నాడు గాని అతని ఊహలకు ఆధారాలు లేవని అర్థం.

నేను నమ్ముచున్నదేమనగా నేను బయలుపరిచిన ఈ వివరణ దేవుని యొక్క ఎన్ని చేయబడిన బిడ్డల యొక్క చెవులలోనికి పడినప్పుడు నాశనకరమైన భిన్న బోధనల యొక్క కాడిని ఈ బయలపాటు విరుగగొట్టును అప్పుడు వారు విమోచించబడుదురు.

***

*** మీ యొక్క ప్రశ్నలు, సలహాలు, సూచనలు, ఈ క్రింది (రచయిత) అడస్సులకు సంప్రదించగలరు. (మెయిల్ చేయగలరు)**

*Pastor.* **DALTON BRUCE**
Bethel (The House of God), Calcutta Road No.2, P.O.Box 238,
**Freeport, Trinidad, West Indies.**
Fax : 1868 636 0454 / Tel : 1868 679 3281
Email : mountainspring_@hotmail.com (or) shalom10@tstt.net.tt.
Website : www.bethelthehouseofgod.net

****************************************************************************************

*** మీకు మరిన్ని ఉచిత తెలుగు మరియు ఇంగ్లీషు పుస్తకములు, కరపత్రాలు, సి.డి.లు, డివిడీలు మొ॥ కావలసినచో ఈ క్రింది అడ్రసుకి సంప్రదించగలరు :**

*Pastor.* **Joshua Ebenezer,**
Church of Lord Jesus Christ,
**PATHA BOBBILI - 535 558**
Vizianagaram District, Andhra Pradesh.
Email Id : joshua_ebenezer777@yahoo.com
**Telephone : +91 94942 38357, + 91 98482 29505**



# ముందు మాట

అక్టోబరు మాసము, 2000 సంవత్సరం, 22వ తారీఖున (Bethel the House of God), Calcutta Road No.2, Freeport, Trinidad, West Indies నందు అనేకమైన వర్తమాన సంఘములు మరియు వర్తమాన విశ్వాసులు 14 రకాలైన భిన్నమైన బోధనలను బయలుపర్చడాన్కి గొప్ప సభాసమావేశముగా కూడియుండిరి.

ఈ యొక్క గొప్ప సాధక సమావేశమునకు అనేక మంది దేవుడు పిలిచిన మనుష్యులు మరియు మలాకీ 4:5-6 వర్తమాన సేవకులు కూడివచ్చిరి. దేశ, విదేశాల నుండి అనేక మంది దైవ సేవకులు, కరేబియన్, ఉ॥ & ద॥ అమెరికా సేవకులు కూడా ఇటువంటి భిన్నమైన బోధనలను బయలు పర్చినందుకు మాకు మద్దతిని ప్రకటించిరి.

ఈ దైవజనులందరునూ మలాకీ 4: 5 -6 వర్తమానముతో అనేక దశాబ్దములుగా గుర్తింపబడిరి. మరియు అంత్యకాలపు వర్తమానమును కాపాడుటకు అలాగే నాశనకరమైన భిన్న బోధనలను ఓడించడాన్కి విజయవంతంగా పోరాడిరి.

వర్తమానములో వీరికున్న గొప్ప చారిత్రక నేపధ్యం మరియు గొప్ప అనుభవం, అలాగే అబద్ధ ప్రవక్తలు & బోధకుల ద్వారా వర్తమానంలోనికి వడకట్టబడిన భిన్న బోధనలను గూర్చి ఆత్మ సంబంధమైన యుద్ధం చేయుటకు వీరందరూ బేతేలు సంఘం (ట్రినిడాడ్) కాపరుల ద్వారా ఆహ్వానింపబడిరి.

కూడి వచ్చిన ఈ గొప్ప దైవజనులలో కొంతమంది, ఈ 2000సం॥న అబద్ధ సిద్ధాంతములును గూర్చి బయలు పరచుటలో గుర్తింపబడిరి. వాక్యం ద్వారా మరియు సహో॥ బ్రానహాం గారి కొటేషన్స్ ద్వారా అబద్ధ బోధకుల సిద్ధాంతాలు ఓడించబడెను.

లోపము గల ఒక ముఖ్యవ్యక్తి తనకు ముందుగా గల కాపరికి వ్యతిరేకముగా సాక్ష్యం ఇచ్చెను. మరియు ఆ నిష్క్రమనము తర్వాత వారి యొక్క వ్యక్తిగత అభ్యంతరములు వలన పోరాటముగా మారిపోయెను.

దేవుని చేత ఎన్నుకొనబడిన సేవకుల ద్వారా మిగతావారు వారి యొక్క ఐక్యత మరియు సహవాసము వారి యొక్క సమాజములలో కొనసాగించిరి.

వారు వారి యొక్క నిష్క్రమనమును గూర్చి వారి యొక్క సాక్ష్యములు మోసపూరితముగాను, వేషధారణగాను మరియు తిరస్కరణగానీ లేవు మరియు అవి పాటలు ద్వారా, వ్రాయబడిన మరియు సజీవ ప్రసంగములు ద్వారా సాక్ష్యముగా ఉన్నవి. ఆ రెండు పుస్తకములు ప్రపంచ వ్యాప్తముగా ఉన్న వేలాది వర్తమాన విశ్వాసుల క్షేమాభివృద్ధికై వ్రాయటం కొనసాగించటం జరిగినది.

దేవుని సేవకులు తప్పడు బోధనలను గూర్చి వారి యొక్క వివరణలను సాక్ష్యముల మీద ఆధారపడలేదు గాని "నిర్గమనము" వద్ద సంవత్సరాలుగా ఆధారాలుతో ఉన్న సిద్ధాంతాల మీదనే ఆధారపడిరి. ఆ పుస్తకములు పంపిణీ చేయు వారి వద్ద నుండి లభ్యమగును. (చివరిపుట - చూడము).

వారు ఈ వివరణ లేక బయలుపాటును అనగా ఈ 14 ఆర్టికల్స్‌ను వివరించుటకు చాలా సామాన్యముగా చేరువయ్యారు. అవి అయస్కాంతపు టేపులలోను మరియు వీడియోలలోను భద్రపరచబడినవి.

ఈ చిన్న పుస్తకము ఆ టేపుల నుండి తీయబడి వ్రాయబడినదే. మీరు నాశనకరమైన ఈ భిన్న బోధనలను గూర్చి త్వరలో కొంతమంది దేవుని సేవకులు ఉచిత, స్వేచ్ఛాయుత అర్పనల ద్వారా ముద్రించబడును ఎందుకనగా ఈ దేవుని సేవకులు నీకోలాయితుల క్రియలను ద్వేషించుచున్నారు. మరియు దేవుడు కూడా వాటిని ద్వేషించుచున్నాడు. (ప్రకటన : 2:6).

ఈ పుస్తకము అమ్మకమునకు కాదు. ఉచితము, మరియు దీనిని మలాకి - 4 : 5- 6 వర్తమాన విశ్వాసులు ముద్రించుకొనవచ్చును. అయితే ఏ విధముగా దీనిని మార్చరాదు. ఈ పుస్తకములో గల టైప్ మరియు Print (ప్రింట్) దోషములకు మిమ్ములను క్షమాపణ అడుగుచున్నాము.

## పరిచయము

మన ప్రభువైన యేసుక్రీస్తు యొక్క కృపమూలముగా అంతర్జాతీయముగా అనేక మంది ప్రజలు ఏక శరీరముగా మన ప్రభువైన యేసుక్రీస్తు యొక్క పరిచర్యతోను మరియు తన దీనదాసుడు మరియు 20వ శతాబ్ధపు ప్రవక్త అయిన విలియం మారియన్ బ్రాన్హముతోను గుర్తించబడుచున్నారు.



క్రీస్తు దేవుని యొక్క వాక్యముగా పిలువబడియున్నాడు. ఆయన ఇప్పుడు ఆవిధముగా పిలువబడియున్నాడు. అయితే ఆయన ఒక నామమును పొందుకొనియున్నాడు గానీ అది ఏ మనిషికి ఇంకా తెలియదు. అయితే ఆయన ఇప్పుడు దేవుని వాక్యముగా పిలువబడియున్నాడు. (యేడు ముద్రలు - పేజీ : 159).

**ఆయన ఆ రీతిగా పిలువబడ్డాడు. అయినప్పటికి ఆయనకొక నామమున్నది. ఒక వేళ "ప్రత్యక్ష పరచబడిన వాక్యము" అనునది ఆయన యొక్క క్రొత్త పేరైనచో ప్రవక్త దానిని గూర్చి చెప్పి ఉండేవాడు కదా ! అయితే సహో॥ బ్రెన్‌హాం గారు ప్రత్యక్షపరచబడిన వాక్యమే ఆయన యొక్క క్రొత్త పేరు అని ఎన్నడూ చెప్పలేదు. అయితే యేసుక్రీస్తు యొక్క ఆ యొక్క క్రొత్తపేరు ఇంకా సంఘమునకు బయలపరచబడలేదు.**

యేసు యొక్క నూతన నామము ప్రత్యక్షపరచబడిన వాక్యమని, **JVHU** అని లేక ప్రత్యక్షత ద్వారా యేసు అని నమ్ము ప్రజలు ఎవరైనా సరే **వారు దెయ్యము యొక్క భ్రమలోనున్నారు**. వారు సాతాను ద్వారా అభిషేకించబడ్డారు. వారు పది ఇంచీల దళసరి గల ఇనుప అడ్డు గజాల వెనకాలనున్నారు. ఆ పేరు యొక్క ప్రత్యక్షత వారికి లేదు. వారు వారి యొక్క దుష్ట అబద్దములకు మరియు ప్రపంచవ్యాప్తముగా వారు నమ్ముచున్న భిన్న బోధలకు మారుమనస్సు పొందవలసియున్నారు. వారు గర్విష్టులు మరియు తిరిగి జన్మించలేదు. కావున వారి గర్వ హృదయాలను తగ్గించుకొని మారుమనస్సు పొందవలసియున్నారు.

ఇప్పడు యేసు ఒక క్రొత్త పేరును కలిగిఉన్నచో తన యొక్క వధువు కూడ అదే పేరును ధరించుకొనవలసియున్నది అయితే ఆమె ఆ పేరును కేవలం వివాహం తరువాత మాత్రమే అనగా వధువు మరియు వరుడు ఏకమై కలిసి ఆ క్రొత్త పేరును ధరించుకొనును.

నేను అతనిపై నా క్రొత్త పేరును వ్రాసెదను. అన్నియు నూతనమైన తరువాత. పిమ్మట ఆయన తన క్రొత్త పేరును ధరించుకొనును మరియు అదే పేరు తన పెండ్లికుమార్తెకు కూడ ఉండబోవును. (సంఘ కాలములు - పేజి : 315).

క్రొత్త పేరేమిటో ఏ ఒక్కరు కూడ ఊహించలేక పోయిరి. అయితే అది ఇవ్వబడుటకు ఆత్మ యొక్క ప్రత్యక్షతగా ఉండబోవుచున్నది మరియు దానినెవరు తృణీకరించలేరు. అయితే సందేహము లేకుండా ఆయన ఏ దినమునకైతే ఆ నామమును బయలుపరచాలని కోరుకొనుచున్నాడో ఆ దినమునే దానిని అనుగ్రహించును.

♦ జయించువారికి వారి మీద వ్రాయబడు మూడు వేర్వేరు పేర్లు కలవు.

1) దేవుని యొక్క పేరు అనగా యేసు

2) దేవుని పట్టణము పేరు

3) ప్రభువు యొక్క పేరు

యేసు జయించినపుడు ఆయన పేరు మారిపోయినది అయితే ఆయన దానిని తెలియజేయబోవుచున్నాడు మరియు ఆయనతో ఉండి జయించిన వానికి తన యొక్క నూతన నామమును బయలుపరచబోవు చున్నాడు. (తుయతైర సంఘకాలము - పేజి : 293).

"ఇప్పుడు దేవుని యొక్క పేరు ఏమిటి ? యేసు.... భూమి మీదను మరియు పరలోకమందును అంతటా యేసునామముతో పిలువబడును.... మరియు నా దేవుని యొక్క పట్టణపు పేరు అనగా నా దేవుని నుండి, పరలోకము నుండి రాబోవుచున్న యెరూషలేము యొక్క పేరును వ్రాసెదను. (ఫిలదెల్ఫియా సంఘకాలము - పేజి : 421).

"మరియు నా యొక్క పేరు ఆయన మీద వ్రాసెదను. నా యొక్క పేరు. అన్నియూ నూతనము అయినప్పుడు ఆయన తనపై ఆ నూతన పేరు వ్రాయును మరియు అదే పేరు వధువు యొక్క పేరుగా ఉండును. అయితే ఆ పేరు ఏమిటో ఏ ఒక్క వ్యక్తి కూడా ఊహించుటకు సాహసించలేదు. అయితే అది అనుగ్రహింపబడుటకు ఆత్మ యొక్క ప్రత్యక్షతగా ఉండబోవు చున్నది మరియు ఏ ఒక్క దానిని తిరస్కరించలేడు. **అయితే నిస్సందేహముగా ఏ దినమునకైతే ఆయన ఆ ప్రత్యక్షతను ఇవ్వవలెనని కోరుచున్నాడో ఆ దినమునకే ఆ నామమును అనుగ్రహించును.** మనము ఊహించుదానికంటే ఆ నామము తెలుసుకొనుటకు ఎంతో అద్భుతముగా ఉండబోవును. (సంఘకాలము - పేజి : 318).

లేఖనము విఫలము కాకున్న నిరూపించున్నదేమనగా యేసు అనుపేరు ప్రభువు యొక్క నూతన పేరు కానేకాదు. అయితే అది దేవుని యొక్క మరియు ఆయన కుమారుని యొక్క విమోచన పేరుగా ఉన్నది. **మరియు నూతన నామము అనునది యేసు అను నామమునకు భిన్నమైనది అయితే అది ఇంకా బయలుపరచబడవల్సి యున్నది.** కొంతమంది ఆ క్రొత్తపేరును ప్రత్యక్షపరచబడిన వాక్యముగా ప్రకటించుచున్నారు. దానికి వారు ప్రకటన : 19 అని సూచించున్నారు. అయితే అది సహో:బ్రెన్‌హా గారు చెప్పిన దానికి భిన్నముగా ఉన్నది.



1933సం॥లో ఒక సహజాతీతమైన వెలుగు నక్షత్ర రూపంలో కన్పించినది. మరియు దేవుడు తన అతీతమైన స్వరము ద్వారా ఆకాశము నుండి మాట్లాడుతూ "బాప్తిస్మము ఇచ్చిన యోహాను నా మొదటి రాకడకు ఏలాగైతే వెళ్ళెనో అలాగనే నా ప్రవక్త అయిన విలియం బ్రన్హాం ముందుగా వెల్లును."

ఈ సంభవమును అక్కడ కూడియున్న 400 మంది ప్రజలు సాక్ష్యమిచ్చిరి. అది సహో : బ్రనహోము గారు 1933 జూన్ మాసంలో అమెరికా దేశములో ఓహియో నది తీరములో ఆయన 17వ వ్యక్తికి బాప్తిస్మము ఇచ్చుచుండగా జరిగినది.

1950వ సం॥ అమెరికా దేశంలో టెక్సాస్ రాష్ట్రం HOUSTON నందు ఒక వెలుగు చిత్రము ఫోటో తీయబడెను. అది సహో: బ్రానహోము గారి తలపై వ్రేలాడుచుండెను. మరియు ప్రపంచచరిత్రలో ఒక సహజాతీతమైన వెలుగును ఫోటో తీయడం అదే మొదటిసారి. అది ఇప్పటి యు.ఎస్.ఎలో వాషింగ్టన్ డి.సి నందు ఆర్ట్స్ హాల్‌లో వ్రేలాడుచున్నది. ఆ ఛాయాచిత్రమును Gordon Lindsay గారు రచించిన "దేవుని నుండి పంపబడిన ఒక మనుష్యుడు" అను పుస్తకములో చూడగలరు. ఆ పుస్తకంలో ఆ చిత్రము మాత్రమే గాక ఆ చిత్రము గూర్చి విజ్ఞానశాస్త్ర పరిశోధన చేసిన "మిస్టర్ జార్జ్ లేసి" యొక్క ధృవీకరణ పత్రములు చూడగలరు. (ఇతడు ఎఫ్.బి.ఐ పరిశోధనశాలలో పరిశోధకుడు మరియు తన ప్రయోగశాల యందు ఆ చిత్రమును గూర్చి పరిశోధించి ఇది వాస్తవమైనదని ధృవీకరించెను. మరియు ఆ చిత్రము యొక్క Negative ను ఎంతో జాగ్రత్తగా పరిశీలించి అది యధార్థమైనదని నిరూపించెను.

ఈ విషయము విలియం బ్రెన్‌హాం గారి జీవిత చరిత్ర అయిన పుస్తకము సంఖ్య 3లో కూడ చెప్పటం జరిగింది. దానిలో ఆ రచయిత చెప్పినదేమనగా నా అవగాహన ప్రకారముగా ఒక సహోజాతీతమైన వెలుగును ఫోటో తీయటం మరియు శాస్త్రయుక్తముగా నిరూపించటం ప్రపంచచరిత్రలోనే ఇది మొట్ట మొదటిది. (ఒక ఆసాధారణమైన విలియం బ్రెన్‌హాం గారి జీవిత చరిత్ర By Jorgenson).

ఇది ప్రవక్త మోషే నాయకత్వం క్రింద ఐగుప్తు దేశములో నుండి ఇశ్రాయేలీయులను అగ్ని స్థంభపు వెలుగులో నడిపించిన ఆ నిబంధన దూతయే. ఇది దమస్కు మార్గములో సౌలును గ్రుడ్డితనముతో మొత్తినది, ఆ దూతయే (అపో॥ 9).

1946లో ప్రభువు యొక్క దూత విలియం బ్రెన్‌హాం గారికి మానవ రూపంలో కనిపించి సర్వప్రపంచానికి దైవిక స్వస్థత అనే వరమును తీసుకువెళ్ళమని విధిని ఇచ్చెను.ఈ గొప్ప విధి అపోస్తులుల తరువాత ఈ ప్రవక్త జీవితములో ప్రపంచానికి గొప్ప ఉజ్జీవమును తీసుకొని వచ్చెను మరియు ఈ ఉజ్జీవానికి సాక్షులుగా ఆ కాలపు పేరు గాంచిన సువార్తికులైన **Oral Roberts** మరియు **T.L. Asborn** సాక్ష్యమిచ్చిరి.

యేసుక్రీస్తు శక్తి ద్వారా విలియం బ్రెన్‌హాం గారి పరిచర్యలో జరిగిన ఆసాధారణమైన సూచనలు, అద్భుతములు, ఆశ్చర్యకార్యాలు ఇంతవరకు ఏ ఒక్క వ్యక్తి చేయలేకపోయిరి లక్షల కొలది రోగులు, స్వస్థత నొందిరి మరియు చనిపోయినవారు లేపబడిరి. దేవుడు అనుగ్రహించిన ఈ పరిచర్య ద్వారా అనగా 20వ శతాబ్దపు ప్రవక్త ద్వారా సుమారు 30 లక్షల మంది నూతన ఆత్మలు రక్షించబడినవి. అంతర్జాతీయ సార్వత్రిక సంఘముగా మేము నమ్ముచున్నదేమనగా **విలియం బ్రెన్‌హాం అను ఈ వ్యక్తి మలాకి 4 : 5 : 6 ప్రకటన 3 : 14 మరియు ప్రకటన 10 : 7** లేఖనాలు నెరవేర్పుగా నమ్ముచున్నాము. ఆయన బైబిలులో ఉన్న మర్మములు బయలపరుచుటకు దేవుని చేత వాడబడెను మరియు యేసుక్రీస్తు మర్మములు బయలుపరచుటకు దేవుని చేత వాడబడెను మరియు యేసుక్రీస్తు యొక్క రెండవ రాకడకు ముందుగా వచ్చు దూత మరియు ఇదిగో పెండ్లి కుమారుడు వచ్చుచున్నాడు. ఆయనను ఎదుర్కొనరండి (మత్తయి 25 : 6 అని చెప్పే స్వరం).

గత యుగాలలో మరియు ప్రవక్తల పరిచర్యలలో దేవుడు ఆయా తరాలలో దర్శించి తన యొక్క కాల వర్తమానమును అనుగ్రహించినపుడు మరియు ప్రజలు దేవుని వాక్యమును వినినప్పడు ఒక మిశ్రిత జనాంగము వెంబడించుట జరుగుచున్నది. అదే రీతిగా విలియం బ్రాన్‌హాం గారి పరిచర్యలో కూడ జరుగుచున్నది. ప్రస్తుతం ఈయన వర్తమానమును ఒక



సంఘము ప్రభువు యొక్క నూతన నామము ద్వారా దేనిని ఉత్పత్తి చేయవల్సియున్నది ? పాపము పైన అధికారము, యాజకులు పైన, దెయ్యపుశక్తి పైన పాతాళము, మరణము మరియు సమాధి పైన అధికారము చేయవల్సి ఉన్నది. యేసు తన యొక్క తండ్రి నామమున వచ్చియున్నాడు, ఆయన ఆ పేరును కుమారుడైన యేసుగా ధరించాడు. అయితే అది ఒక విమోచన పేరుగా ఉన్నది అనగా మావన జాతిని రక్షించుటకు ఆయన కల్వరి శిలువలో చనిపోయియున్నారు. కావున **అప్పటికి యేసు నామము ఒక క్రొత్త నామము.** JVHU లేక యెహోవా అనునది పాతనామము. ఆ నూతన నామము యొక్క శక్తి ద్వారా దేవుడు తన యొక్క శక్తిని ప్రదర్శించాడు. అయితే JVHU లేక యెహోవా అను నామములో పరసయ్యులు బిగ్గరగా కేకలు వేసినప్పటికీ వారు ఏమీ సాధించలేక పోయారు.

ఆ కాలానికి వచ్చిన యేసు అనే క్రొత్త పేరు ద్వారా ఆ కాలములో రోగులు స్వస్థతనొందిరి, కుష్ఠరోగులు శుద్ధి అయ్యిరి, దెయ్యములు పారిపోయినవి. మరియు మృతులు లేపబడిరి, రొట్టెలు విస్తరించినవి, తుఫాను నెమ్మదించినది మరియు యేసు నరకమును జయించెను, మరణమును జయించెను మరియు సమాధి మరణము నుండి జయించెను. మరియు యేసు భూమి మీద నుండి పైకి ఎత్తబడెను. ఆయన నాలుగు సువార్తలను మనకు విడిచిపెట్టెను మరియు సహజాతీతమైన కార్యములు జరుగుట అవి సాక్షార్ధమై గ్రంధములలో లిఖితమాయెను. యేసు అనే క్రొత్తపేరు ద్వారా అపోస్తలుల సంఘము పరిశుద్ధాత్మ యొక్క గొప్ప కార్యములను చేసెను. అప్పటికి సంఘమునకు ఆ క్రొత్త పేరు(యేసు) అధికారమును అనుగ్రహించినది.

చివరి సంఘకాల వర్తమానికుడైన సహో॥ బ్రెన్‌హాం గారు అనువంటి రకమైన పెంతుకోస్తు అనుభవంతో మరియు యేసుక్రీస్తు యొక్క నామముతో సమస్త ప్రపంచమును అద్భుతములు, సూచనలు మరియు ఆశ్చర్యకార్యములుతో యేడు సార్లు ఈ ప్రపంచమును కదిలించెను. **ఆ యొక్క దేవుని యొక్క శక్తివంతమైన సేవకుని ద్వారా కొన్ని దశాబ్ధములు యేసు నామము ప్రయోగిస్తూ సంఘము ఏది ఉత్పత్తి చేయవలెనో దానిని అతడు ఉత్పత్తి చేసెను.** అయితే ఆ ప్రవక్త తన యొక్క అన్ని కార్యక్రములలో కూడా తనను తాను ఎన్నడూ హెచ్చించుకోలేదు. సరికదా ప్రభువు యొక్క నూతన నామము యేసు అని ఎన్నడునూ చెప్పి దేవదూషణ చేయలేదు.

పొరబడుచున్నారు". "ప్రత్యక్షత ద్వారా యేసు" అను ఈ నూతన నామ సిద్ధాంతము అపొ॥ 3:16 నుండి వచ్చినది". ఆయన నామమందలి విశ్వాసమూలముగా ఆయన నామమే మీరు చూచి దీనిని యెరిగియున్న వీనిని బలపరిచెను".

ఆయన యొక్క విమోచన నామమైన యేసు అనేది ఆది సంఘమునకు, మరియు అపొస్తులుల బలయపరబడెను. కావున వారు ఆ నామమును ఎరిగిరి. లేఖనములు ప్రకటించున్నదేమనగా యేసు ఒక పేరును కల్గి ఉన్నారు. అయితే అది ఆయనకు తప్ప మరి ఎవనికిని తెలియదు. లక్షలకొలది క్రైస్తవులకు ప్రత్యక్షత ద్వారా యేసు నామమును గుర్తించిరి మరియు దాని ద్వారా వారి జీవితాలలో అనేకమైన దేవుని వాగ్ధానములు కూడా నెరవేరినవి.

ప్రకటన - 19 : 12 వ్రాయబడిన ఒక నామము ఆయనకు కలదు. అది ఆయనకేగాని మరిఎవనికినీ తెలియదు. సహో: బ్రెన్‌హాంగారు ప్రకటన - 19:12ని అనువదించారు. మరియు యేసు అనేది ప్రభువు యొక్క విమోచన నామమని చెప్పిరి అయితే ఒక అజేయునిగా ఆయన ఒక నామమును పొందుకొనియున్నారు. అది ఆయనకే తప్ప మరిఎవనికినీ తెలియదు.

"మరియు భూమి మీద ఆయన యొక్క విమోచన నామము యేసు - యేసు ఆయన భూమి మీద ఉన్నప్పుడు ఆయన ఒక విమోచికునిగా ఉండెను, అది సత్యము. అయితే ఆయన మరణమును జయించి మరియు పాతాళమును జయించి పరమునకు ఆరోహణమైనప్పుడు ఆయన ఒక నామమును పొందుకొన్నాడు. అయితే ఆ కారణమును బట్టి వారు వారి మార్గంలో గట్టిగా అరుచుచున్నారు. గానీ ఏమియు పొందుకొనుటలేదు. ఎందుకనగా అది ఉరుములలో బయలుపరచబడెను. ఈ సంఘమును మార్చుటకు ఏదో ఒకటి అవసరమైయున్నది. ఏదో ఒకటి కావల్సియున్నదని మీకు తెలియును ! **గమనించండి, ఆయనకు తప్ప మరిఎవరికినీ తెలియదు, ఇప్పుడు గమనించండి అది ఆయనకు తప్ప మరిఎవనికినీ తెలియదు.** ఇప్పుడు గమనించండి అది ఆయనకు తప్ప మరిఎవనికినీ తెలియదు. (ప్రకటన - 19) (ఏడు ముద్రలు పేజి - 158)



మిశ్రిత జనాంగము వెంబడించుచున్నది మోషేను ఆనాడు అగ్ని స్థంభం క్రింద వెంబడించిన మాదిరిగా ( IIవ కొరింథి:10).

అధిక వాంఛ కలిగిన కొంతమంది ప్రసంగీకులు లేచి, ఈ వర్తమానమును వంకర చేయుచు అపొ॥ పౌలుగారి పరిచర్య క్రింద ఏ రీతిగా నాశనకరమైన బిన్న భోదనలును తీసుకొనివచ్చిరో ఇప్పడు అలానే చేయుచున్నారు. (అపొ॥ 20, గల111:8-9). అట్టి రకమైన ప్రయత్నాలు పౌలుగారి వర్తమానాన్ని నాశనం చేయలేకపోయాయి. ఎందుకనగా పౌలుగారు అన్యజనులుకు ఒక వెలుగుగా అభిషేకించబడెను మరియు అన్యజనులుకు రక్షణను ప్రకటించటానికి ఒక గొప్ప వర్తమానముతో వెళ్లెను. అదే రీతిగా నేడు విలియం బ్రెన్‌హాం గారు ఈ అంత్యకాలములో ఎన్నిక చేయబడిన వధువు కొరకు ఒక వర్తమానంతో బయలు వెళ్లిరి.

అందుచేత నాశనకరమైన భిన్న బోధనలును గూర్చి వివరణ మీ యొద్దకు వచ్చునపుడు విలియం, బ్రాన్‌హాంగారి వర్తమానముతో వాటిని మీరు సరిపోల్చకొనవలసియున్నారు. ఆ భయంకరమైన మహాదినమునకు ముందు ఇదిగో నేను ప్రవక్తయగు ఏలీయాను మీ యొద్దకు పంపుదును. (మలాకి : 4 : 5).

నేడు ఇచ్చట దేశ వ్యాప్తముగా, మరియు ప్రపంచ వ్యాప్తముగా కూడి వచ్చిన మీ అందరికి ప్రభువైన యేసుక్రీస్తు నామములో సమస్త సంఘమునకు సేవకులకు వందనములు చెప్పచున్నాను. ప్రపంచ వ్యాప్తముగా ఉన్న మలాకి :4 : 5 యొక్క అంత్యకాల విశ్వాసులందరికి మరియు ఈ యొక్క పుస్తకమును చదువుచన్నవారందరికి, ప్రత్యేకమైన వందనములు తెలియచేయుచున్నాను. నా యొక్క యధార్ధమైన కోరిక ఏమనగా ప్రభువు విరిగిపోయిన (చెదిరిపోయిన) తన శరీరమును ఒకే విశ్వాసములోను, మరియు ఒకే శరీరముగా తనలోనికి వధువును ఐక్యము చేయవలెనని. (దీనిని ఆయన వాగ్ధానము చేసెను).

కాబట్టి మేము నమ్ముచున్నదేమనగా మా ఈ చిన్న ప్రయత్నము ఆ దర్శన నెరవేర్పుకు మిమ్ములను చేరువ చేయగలదని. సత్యము సంఘమును ఐక్యం చేస్తుంది. అయితే భిన్నమైన భోధదానిని ముక్కలు చేస్తుంది (Iవ కొరింది 18 : 19).

2000 సంవత్సరము మధ్యకాలము కొంతమంది సేవకులు మరియు సంఘ సభ్యులు కొన్ని సిద్ధాంతములను మా వద్దకు తీసుకువచ్చిరి. వాటిని గూర్చి మేము అధికముగా ప్రార్ధించి వాక్యము, కాలవర్తమానము ద్వారా పరీక్షంచిన తరువాత ఆ భోధనలు లేఖన విరుద్ధముగాను, మరియు భిన్నమైన బోధనలుగా ఉన్నట్లుగా గుర్తించాము.

కావున ఈ మా యొక్క నేటి కూడిక అనునది ఒక చారిత్రిక ఘట్టముగా మిగిలిపోవునదిగా తలుంచుచున్నాము. మేము ఆత్మలో ప్రేరేపింపబడి, విశ్వాసము కొరకు రక్షించి పోరాడే వ్యక్తులుగా అట్టి నాశనకరమైన భిన్న భోదనలును లేఖన వెలుగులో పరిశీలించి ఓడించవలసియున్నది. ఈ యొక్క పోరాటముకు దేవుని యొక్క పునరుద్ధరణ ప్రవక్తయైన ఏలీయా యొక్క వర్తమానము కూడా మద్దతు నిచ్చుచున్నది. (మత్తయి :17:11, మలాకి 4:5)

నాశనకరమైన భిన్న బోధనలు యొక్క వివరణ అనువాదపు అడ్డు గజాలు ఆర్టికల్స్1-14 అను ఈ సందేశములు సర్వప్రపంచ వ్యాప్తముగా ఉన్న వధువుకు క్షేమాభివృద్ధి కలుగజేయును. మరియు అట్టి భిన్న బోధనలు బోధించువారికి ఇది ఒక కనువిప్పు గాను మరియు ఈ కాల వర్తమాన విశ్వాసమును అనగా సహో : బ్రెన్‌హాంగారి ద్వారా పంపబడిన ఈ వర్తమానము కొరకు ఎంతమందైతే పోరాచుచున్నారో ఇది ఒక ఆయుధముగా ఉండగలదు.

ఈ వర్తమానములు మీకు చేరునప్పడు ఒక విషయం మీరు అర్థం చేసుకోగలరు అదేమనగా ఈ మా వివరణ సందేశముల ద్వారా మేము ఏ ఒక్క వ్యక్తిని ఏ గుంపును గాని వ్యక్తిగతముగా దాడి చేయవలెననేది మా ఉద్దేశ్యం కాదు. అయితే ఇది దేవుని ఆత్మ ద్వారా ఉద్దేశపూర్వకముగా నిర్మాణము చేయబడినవి అనగా క్రీస్తు యొక్క వర్తమానము లోనికి చొరబడిన నాశనకరమైన భిన్న బోధనలును బయలు పరుచుటే మా లక్ష్యము.

మేము దేవుని సేవకులుగా ఎటువంటి రకమైన కార్యాలయమును (ఆఫీస్) అనగా ప్రవక్త, ఎనిమిదివ వర్తమానికుడు, క్రీస్తు లేక మనుష్య కుమారుడు మరి ఏ ఇతర ఆఫీస్ గిఫ్ట్ ప్రకటించుకొనుట లేదు. మహా గొప్ప విశ్వాసమును తీసుకువచ్చిన తరువాత నాశనకరమైన భిన్న బోధనలును బయలపరుచుటకు ఒక ఆఫీస్ గిఫ్ట్ ప్రత్యేకముగా ఉండవలసిన అవసరంలేదు.



"క్రీస్తు దేవుని వాక్యముగా పిలవుబడ్డాడు. ఆ విధముగా ఆయన ఇప్పుడు పిలువబడుచున్నాడు. అయితే అతనికి ఒక క్రొత్త పేరు ఉన్నది. అయితే అది ఆయనకే తప్ప మరి ఎవనికిని తెలియదు. అయితే ఆయన ఇపుడు దేవుని వాక్యముగా పిలువ బడుచున్నాడు." (ఏడు ముద్రలు పేజి : 159).

మన ప్రభువైన ఏసుక్రీస్తు ఒక నూతన నామమును కలిగి ఉన్నారు. అయితే ఇది ఈ అంత్యకాలములో బయలుపరచబడల్సి ఉన్నది. ఆ నామము సంపూర్ణ విజయముగా ఉండబోవును. మరియు నరకము మీద, మరణము మీద మరియు సమాధి మీద ఆనామము విజయము సాధించును. (ప్రకటన : 19 : 11-21).

ప్రకటన - 3 : 12-13 "మరియు నా దేవుని పేరును, నా దేవుని పట్టణపుపేరును, నా క్రొత్త పేరును వాని మీద వ్రాసెదను".

క్రీస్తు యొక్క నూతన నామము యొక్క ప్రత్యక్షతను పొందుకున్నామని ప్రజలు చెప్పచున్నారు. అయితే అది జగత్తుపునాది వేయబడక ముందే ఒక రహస్యముగా ఉన్నది. అయితే అట్టి వారు లేఖనములు ద్వారా మరియు వర్తమానము ద్వారా దానిని నిరూపించగలరా ?ఆ క్రొత్త పేరు వారనుకొను చున్నట్లుగా బయలు పడితే ......

**1) అది ఎప్పుడు బయలుపరచబడినది ?**

**2) దానిని ఎవరు బయలుపరిచారు ?**

**3) ఆ పేరు ఏమిటి ?**

**4) ఆ పేరు ద్వారా వారు ఏ క్రియలు చేయగలిగారు ?**

**5) ఆ క్రొత్త పేరు  బయలుపరచబడినదని ఆధారం ఏమిటి ?**

♦ పరిశుద్ధ గ్రంధము నుండి ఆమోసు : 3 : 7 చదవండి.

దేవుడు తన రహస్యము తన సేవలకులైన ప్రవక్తలకు బయలుపరచును. సంఘమునకు ఏవిధమైన మర్మము దేవుని నుండి బయలుపరుచటకు ఖచ్చితముగా ఎన్నిక చేయబడిన ఒక మనిషి, ఒక ప్రవక్త ఒక ప్రత్యేకమైన కాలములో వచ్చి దేవుని చేత నిరూపించబడవల్సి ఉన్నది.

"ప్రత్యక్షత ద్వారా యేసు" అను ఈ క్రొత్తపేరు యొక్క సిద్ధాంతము లేఖన విరుద్ధం మరియు నేటి కాల వర్తమానమునకు విరుద్ధం. "లేఖనములను గానీ లేక దేవుని యొక్క శక్తిని గాని తెలియకయే మీరు

## భిన్నమైన బోధ : సంఖ్య - 8

### "యేసు యొక్క నూతన నామం "ప్రత్యక్ష పరచబడిన వాక్యం", "ప్రత్యక్షత ద్వారా యేసు" మరియు JVHU

**నా పేరు దిల్‌రాజ్ కుమార్,** నేను సువార్త యొక్క పరిచారకుడును. నేను ఇచ్చట కుయుక్తి గల మనుషులు ద్వారా ప్రచారం చేయబడుతున్న నాశనకరమైన భిన్న బోధనలను బయలు పరుచుచున్నాను. మరియు అట్టి భిన్న బోధకుల యొక్క నోళ్ళు మూయబడవల్సి ఉన్నది.

నేను ఇప్పుడు భిన్నబోధ సంఖ్య : 8 "ప్రత్యక్షపరచబడిన వాక్యం", ప్రత్యక్షత ద్వారా యేసు "మరియు" JVHU దీనిని తప్పు అని నిరూపించబోవుచున్నాను.

యేసుక్రీస్తు యొక్క నూతన నామము అనునది ప్రత్యక్ష పరచబడిన వాక్యం, ప్రత్యక్షత ద్వారా యేసు లేక JVHU అని మనము అనుకున్నచో అప్పుడు ఆ నామము సమస్త క్రైస్తవ ప్రపంచమునకు తెలిసినట్లే కదా!. నరకంలో ఉన్న ప్రతి దెయ్యమునకు తెలిసినట్లే గదా. ప్రతి పోప్, కార్డినల్, బోధకునికి మరియు ప్రతి సంఘశాఖ క్రైస్తవునికి ఆ నామము తెలిసినట్లే కదా! కావున **ఆయన యొక్క క్రొత్త పేరు అనునది ప్రత్యక్షపరచబడిన వాక్యము, ప్రత్యక్షత ద్వారా యేసు లేక JVHU అనునవి ఎంతమాత్రమును కాదు.**

లేఖనము ఖచ్చితముగా నిరూపించున్నదే మనగా ప్రభువు యొక్క నూతన నామము అనునది 'యేసు' ఎంత మాత్రమునూ కాదు. అయితే ఇది దేవుని యొక్క మరియు ఆయన కుమారుని యొక్క విమోచన నామము. నూతన నామము అనునది యేసు అనుపేరుకు భిన్నమైనది. ప్రత్యక్ష పరచబడిన వాక్యము, JVHU లేక Sahadeo గా గుర్తించబడినవి కావుగాని మరియు ఆయన నామము ఇంకా బయలుపరచబడవల్సి ఉన్నది.

క్రొత్తపేరు జగత్తు పునాది వేయబడినప్పటి నుండి రహస్యముగా మరుగు చేయబడి ఉన్నది. ఇది ఇంతవరకు సంఘమునకు బయలుపరచబడలేదు. నేను ఇప్పుడు దానిని గూర్చి దేవుని ప్రవక్త (మలాకి : 4) ఏమి చెప్పాడో చుద్దాం.

"అది ఖచ్చితముగా ఆత్మ యొక్క సంపూర్ణ ప్రత్యక్షతగా ఉండబోవుచున్నది అయితే ఆయన ఏ దినమునకు ఆ నామము యొక్క ప్రత్యక్షతను ఇవ్వాలనుకుంటున్నాడో ఆ దినమునకు ఆయన అనుగ్రహించును". (సంఘకాలములు పేజి : 318).



"II వ తిమోతి : 4 : 1-4) దేవుని యెదుటను సజీవులకును మృతులకును తీర్పు తీర్చు క్రీస్తు యేసు ఎదుటను, ఆయన ప్రత్యక్షత తోడు ఆయన రాజ్యముతోడు, నేనుఆనబెట్టి చెప్పునదేమనగా ! వాక్యమును ప్రకటించుము, సమయమందును అసమయమందును ప్రయాసపడుము సంపూర్ణ దీర్ఘ శాంతముతో ఉపదేశించుచు ఖండించుము బుద్ధిచెప్పుము. ఎందుకనగా జనులు హితబోధను సహింపక, దురద చెవులు గలవారై తమ స్వకీయ దురాశలకు అనూకూలమైన బోధకులను తమ కొరకు పోగుచేసుకొని, సత్యమునకు చెవినియ్యక కల్పనాకథలవైపునకు తిరుగుకాలము వచ్చును."

మరియు మొదటి సంఘ కాల వర్తమానికుడు అయిన పౌలు గారు కూడా తనకు అనుగ్రహింపబడిన వర్తమానమునకు వ్యతిరేకముగా బోధించిన అట్టి వారిని సంఘము ఖండించవలెనని ఆజ్ఞాపించిరి.

"మేము మీకు ప్రకటించు ఈ సువార్త గాక వేరే సువార్త పరలోకము నుండి వచ్చిన దూత ప్రకటించినా అతడు శాపగ్రస్తుడు అవును గాక "(గలతి :1:8)". మేము క్రీస్తు యొక్క వధువు క్షేమాభివృద్ధి నిమిత్తం ఈ భిన్నమైన బోధనలను **Expose** చేస్తుండగా మేమంతా విశ్వాసపు నిరీక్షణతోను మరియు క్రీస్తు మరియు తన వాక్యము ద్వారా ఆజ్ఞాపించబడుచున్నాము. అదే రీతిగా అపోస్తులులు, మన ప్రవక్తయైన సహో" బ్రెన్‌హాం గారు కూడ మన ప్రభువైన యేసుక్రీస్తు యొక్క అడుగు జాడలను వెంబడిస్తూ పరిశుద్ధులకు ఒకసారి అప్పగించబడిన ఆ విశ్వాసము (ఆబోధ) విషయమై సమస్త సంఘశాఖల మత ప్రపంచముతో తానొక్కడే పోరాటం చేసెను.

విశ్వాస విషయంతో పోరాటం చేయవలెనని లేఖనం ద్వారా మేము కూడ ఆజ్ఞాపించబడుచున్నాము. "(యూదా 1:1-4)యేసుక్రీస్తు దాసుడును, యాకోబు సహోదరుడునైన యూదా, తండ్రియైన దేవుని యందు ప్రేమించబడి, యేసుక్రీస్తు నందు భద్రం చేయబడి పిలువబడిన వారికి శుభమని చెప్పి వ్రాయునది. మీకు కనికరమును, సమాధానమును ప్రేమయు విస్తరించునుగాక. ప్రియులారా, మనకందరికి కలిగెడు రక్షణను గూర్చి మీకు వ్రాయవలెనని విశేషాశక్తి గలవాడనై ప్రయత్నపడుచుండగా, పరిశుద్ధులకు ఒక్కసారే అప్పగింపబడిన బోధ నిమిత్తం మీరు పోరాడవలెనని మిమ్మును

వేడుకొనుచు మీకు వ్రాయవలసివచ్చెను. ఏలయనగా కొందరు రహస్యముగా జొరబడియున్నారు. వారు భక్తిహీనులై మన దేవుని కృపను కామతురత్వమునకు దుర్వినియోగపరచుచు, మన అద్వితీయ నాధుడును ప్రభువునైన యేసుక్రీస్తును విసర్జించుచున్నారు. ఈ తీర్పు పొందుటకు వారు పూర్వమందే సూచింపబడినవారు."

వర్తమానములో రాబోయే ఈ తప్పడు అనువాదములను గూర్చి 1965లోను సహో॥ బ్రెన్‌హాం గారికి ఒక కల వచ్చినది కావున ఆ కల ఇప్పడు నెరవేరునట్లుగా చూస్తున్నాము. (క్రియల ద్వారా వ్యక్తపరచబడిన విశ్వాసం)

ప్రవక్త కనిన కల ఏదనగా చాలా మంది మంచి ప్రజలు పది ఇంచీలు గల దళసరి ఇనుప గజాల లోపల బంధించబడియున్నారు. (వర్తమాన విశ్వాసులు & సంఘ శాఖల విశ్వాసులు దానికి మాదిరిగా ఉన్నారు) అయితే వారు వారి యొక్క తలలను ఆ యొక్క ఇనుప గజాలకు పెట్టి వారి విమోచన కొరకు వారి తలలు బాదుకుంటున్నారు. కావున ఇది మన ప్రార్ధనలో రాబోతున్నది.

ఈ ఉదయ కాల సమయంలో ఈ ప్రసంగమును **నాశనకరమైన భిన్న బోధనలును గూర్చిన వివరణ - అనువాదవు అడ్డు గజాలుగా నామకరణం చేస్తున్నాము** " (II వ పేతురు 2 : 1 - 2) మరియు అబద్ధ ప్రవక్తలు ప్రజలలో ఉండిరి. అటువలేనే మీలోను అబద్ధ బోధకులుందురు, వీరు తమ్మును కొనిన ప్రభువును కూడ విసర్జించుచు, తమకు తామే శీఘ్రంముగా నాశనము కలుగజేసికొనుచు, నాశనకరమగు భిన్నాభిప్రాయములను రహస్యముగా బోధించుదురు. మరియు అనేకులు వారి పోకిరి చేష్టలను అనుసరించి నడుతురు, వీరిని బట్టి సత్యమార్గము దూషింపబడును."

## * Heresy :- భిన్నమైన బోధ - పదము యొక్క వివరణ :-

క్రొత్త నిబంధనలో భిన్నమైన బోధ **Heresy** అనగా ఏమిటి.

1) ఒక ఎన్నిక చేయబడిన ఆలోచనాకార్యము మరియు ఒక వ్యక్తి యొక్క సొంత అభిప్రాయం (సిద్ధాంతము)

2) వివిధ రకాలైన అభిప్రాయములు, ఆలోచనలు ద్వారా తగాదాలు ఉత్పన్నమౌను. (గలతి:5:20, Iవ కొరింధి 5 : 19).



".... విజ్ఞాన శాస్త్రము గొప్పగొప్ప వస్తువులను తయారు చేయుటను త్వరలో సంభవింప బోవుచున్నవి. .. వారు వాటిని చేసినప్పడు ఒక కారును కూడా చేయుదురు మరియు కారు యొక్క రూపము రోజు రోజుకి మారిపోవును... అవి కోడి గుడ్లు వలె మారి పోవును, ఒక కోడి గుడ్డు ఆకారంలో కన్పించును. అయితే నేను గొప్ప రహదారిని చూచితిని ఆ రహదారి మీద నుండి ఒక కారు వెళ్ళుచున్నది. **అయితే ఆ కారుకి త్రిప్పే చక్రము (స్టీరింగ్ వీల్) లేదు.** అది ఒక శక్తి ద్వారా నియంత్రణ చేయబడుచున్నది. వారు దానిని ఇప్పడే కల్గిఉంటున్నా రు. (యేసు క్రీస్తు యొక్క ప్రత్యక్షత, తుయాతైర సంఘ కాలము పేజి. 325)

విల్లియం బ్రనహాము గారు రంగం మీద నుండి నిష్క్రమించిన తర్వాత ఈ దర్శనములన్నియు నెరవేరిపోయినవని చెప్పటకు ఏ పరిచర్య ఇంకా రాలేదు.. అవన్నియు ఇంకా నెరవేరవలసి ఉన్నవి.

కావున ఓ గౌరవనీయుడైన భిన్నమైన బోధకుడా, విలియం బ్రన్హా ంగారి దర్శనములన్నియు నెరవేరలేదని మీకును మరియు సర్వ ప్రపంచమునకు నేను ఇప్పడు నిరూపించితిని. కావున మీరు మీ యొక్క భిన్నమైన బోధనుండి తిరిగి మారు మనస్సు పొందవల్సి ఉన్నారు.

“ నేను ఇప్పుడు నాయొక్క సంఘపెద్దలను పిలిచి మాట్లాడెదను. ఎందుకనగా దానిని చేయుటకు దేవుడు నా జీవితములో మరియు నా హృదయములో ఒక భారమును ఉంచియున్నాడు. అట్టిది నేనెన్నడూ కలిగి లేను. నేను నా స్వంత గుడారమును ఏర్పాటు చేయవలెనని..... ప్రభువు కూడా ఆ విషయంలో నాకు ఒక దర్శనమును అనుగ్రహించియున్నారు. మరియు ఆ సమయము సమీపించియున్నదని నేను నమ్ముచున్నాను. మరియు ఇచ్చట ఉంటుండగా మనము ఎందుకు ఆ Tent Meeting ను ఏర్పాటు చేయలేము అని తలంచుచున్నాను. (ఆయనను గూర్చి సిగ్గుపడుట-1965)

1965లో సహో బ్రానహామ్ గారు ఒక Tent Meeting ను ఏర్పాటు చేయవలెనని చాలా భారం కలిగి ఉండేవారు. అక్షరార్థమైన లేక వాస్తవమైన (గుడారము) ను ఏర్పాటు చేయవలెనని ఆయన తలంచెను, ఆయనకు తెలుసు ఒక Tent యొక్క దర్శనమును ఆయన కల్గిఉన్నాడని ఆ దర్శనము నెరవేరినట్లు ప్రవక్త ఎన్నడైన చెప్పెనా? అది ఆత్మసంబంధమైనదని ఆయన చెప్పెనా? ఆయన దాని కొరకు ఎదురుచూసారు. ఎలాగైనా దానిని ఏర్పాటు చేయవలెనని ప్రయత్నించారు. ప్రవక్త తన సంఘపు ధర్మకర్తలను పిలిచి అటువంటి Tent ను తన కొరకు వారు కొనగలరేమోనని అడిగెను. **ఒక వేళ అది అక్షరార్థమైన గుడారం కానిచో మరప్పుడు అతడు ఒక Tent ను కొనవలెనని దేనిని గూర్చి అడుగుచున్నాడు ? ఆత్మ సంబంధమైన** Tent ను మీరు కొనలేరు కదా.

దీనులైన కొంతమంది మోసపోతున్నారు. మంచి బోధ ఏదో వారికి తెలియక భిన్న బోధకుల క్రింద ఆకర్షితులైపోతున్నారు. అయితే విమోచన కొరకు మీకు ఒక నిరీక్షణ ఉన్నది. కావున మారు మనస్సు పొంది బయటకు వచ్చి దేవుని వాక్యమును మరియు సత్య సిద్ధాంతమును అంగీకరించండి.

**కావున ప్రవక్త యొక్క దర్శనములన్నియు నెరవేరలేదు ఒక వేళ దర్శనములన్నియు నెరవేరినచో మరి అప్పుడు నరకపు గృహము యొక్క దర్శము, బంగారు చేపను పట్టుకునే దర్శనము, ఒక అతీతమైన సంఘము రావటం అనే దర్శనము మరియు కోడిగుడ్డు ఆకారంలో ఉండి స్టీరింగ్ చక్రం లేకుండా రోడ్డు మీద పరిగెడుతున్న ఒక కారును గూర్చిన దర్శనము మొ॥ వాటిని గూర్చి ఏమిటి?**



3) ప్రత్యక్షపరచబడిన సత్యము నుండి, సిద్ధాంతపరమైన విభేదాలు (లేదా) తప్పడు అభిప్రాయాలు (తీతు 3 : 10, 2వ పేతురు : 2 : 1).

- అటువంటి భేదాభిప్రాయాలుకు వ్యతిరేకముగా అపోస్తులులు చాలా బలముగా సంఘమును హెచ్చరించిరి (అపో॥ 20:29, ఫిలిప్పీ 3 : 2).

*** అనువాదపు అడ్డు గజాలను గూర్చి సహో॥ బ్రాన్‌హాం గారి మాట (Quotation) :-**

“ఒక రోజు ఉదయకాలమున నేను ఒక కల కన్నాను. సాధారణముగా నాకు ఎక్కువ కలలు రావు. నేను కలలు కనే వ్యక్తిని కాను. అయితే ఆ రోజు నా కలలో నేను ఒక మనిషిని చూసాను ఒక యవ్వనస్థుడు సంకెళ్లలో బంధింపబడియున్నాడు మరియు అతడు బయటకు రావాలెనని ప్రయత్నించుచున్నాడు మరియు నేను చెప్పాను.. ఎవరో నాకు ఇలా చెప్పిరి “వారు చాలా భయంకరమైన ప్రజలు వారితో కలిసి ఏమి చేయవద్దు” మరియు నేను ఈ యవ్వనస్థుని చూచినపుడు ఆ సంకెళ్లు నుండి బయటకు రావటానికి ప్రయత్నిస్తున్నాడు అయితే అతడు ఏమి చేయునో అని అతనిని ఒంటరిగానే విడిచిపెట్టాను. అయితే అతడు బయటకు వచ్చెను. మరియు ఇతరులు కూడ బయటకు వచ్చుట నేను చూచితిని. ఇప్పుడు ఇది ఒక కల మాత్రమే. అయితే నేను అటువైపుగా వెళ్లుచుండగా **Roy Borders** అను ఒక సహోదరుని చూచితిని అతడు నాకు స్నేహితుడు. కాలిఫోర్నియా నివాసి అతనిలో ఏదో లోపము ఉన్నట్లుగా నాకు కనిపించెను, అతని నేత్రములు సగము మూతపడినవి లేదా పెద్ద .. కేన్సరు లాంటిది అతని కళ్లు చుట్టూ ఉండెను. మరియు నేను... అతని నుండి ఎవరో నన్ను దూరముగా లాగుచున్నట్టూ అనిపించినది. నేను గట్టిగా అరిచాను ప్రభువైన యేసునామములో సహో॥ బోర్డర్సు దాని నుండి బయటకు వచ్చును గాక! మరియు అతడు నాతో ఇలా మాట్లాడెను. సహో॥ బ్రెన్‌హాం గారు, దీని కంటే మరి ఎక్కువైనది ఇవ్వడు కావాలిసియున్నది దానిని నేను గ్రహించలేకపోవుచున్నాను. దానిని నేను గ్రహించ లేకపోవుచున్నాను. నేను చెప్పాను, నా సహోదరుడా బోర్డర్స్, నేను అతనిని ప్రేమిస్తాను. అయితే ఎవరో నన్ను దూరముగా లాగివేసిరి మరియు అటువైపు నేను చూడగా అచ్చట ఒక స్త్రీ నిల్చోని ఉన్నది. నేను చిన్నప్పుడు కిరాణా సామాన్లు ప్రజలకు దుకాణం

నుండి కొనుటకు వెళ్ళినపుడు మరియు ఆమె పేరు శ్రీమతి **Femdon** ఆమె జెఫర్‌సన్‌విల్ నివాసి. ఆమె నాకు మరియు నా భార్యకు స్నేహితురాలు మరియు ఆమె ఇలా చెప్పెను, సహో॥ బ్రెన్‌హాంగారు, దీని నుండి విడిపించండి."

ఇది ఒక నరకపు గృహము అని నేను చెప్పాను. మరియు చెప్పెను, నీవు ఈ ప్రజలను తప్పగా అర్థం చేసుకున్నావు మరియు చెప్పెను ఈ ప్రజలు చాలా మంచి ప్రజలు. అయితే...

మరియు నేను అటువైపుకు చూచాను. అక్కడ భూమికి క్రింద పెద్ద గది లాంటిది చూచాను. దాని క్రింద పెద్ద గుహ ఉన్నది మరియు అచ్చట పెద్ద ఇనుపు గజాలు 8 - 10 ఇంచీల గజాలు పెద్దవి ఉన్నవి. మరియు అచ్చట గత ప్రజలు వారి చేతులు కాళ్లు త్రిప్పచు వారి తలలను బాదుకొనుచున్నారు. అయితే ఆమె అచ్చట గట్టిగా అరుచుచున్నది సహో॥ బ్రానాహాం, ఈ ప్రజలను విడిపించు. మా అందరిని విడిపించు మేము సమస్యలో ఉన్నాము అని అరచుచున్నది.

ఆమె నాకు వ్యక్తిగతముగా తెలుసు. ఆమె **Church of Christ** (క్రైస్తవ సంఘమునకు) లేక బ్రదరన్ సంఘమునకు చెందినది. అయితే నేను చుట్టూ చూచాను. మరియు చెప్పాను నేను విడిపించాలనుకుంటున్నాను మరియు అటువైపు చుట్టూ చూచాను... నా యొక్క చిన్న శరీరము మరియు అచ్చట పెద్ద అడ్డు గజాలు అచ్చట ఆ దయనీయమైన ప్రజలు ఉన్నారు. మీరు వారి దగ్గరికి వెళ్ళి విడిపించలేరు. ఎందుకనగా ఆ గజాలు ఒక దానికొకటి చాలా దగ్గరగా ఉన్నవి మరియు నేను చూచాను. వారు వారి యొక్క తలలను వాటికి పెట్టి బాదకొనుచున్నారు మానసిక వికలాంగుల వలే. మరియు నేను చూచాను అచట కొన్ని లైట్లు వెలుగుచున్నవి మరియు నేను పైకి చూచాను అచ్చట ప్రభువైన యేసు అనేకమైన వెలుగు కాంతులతో ఆయన చుట్టూ ఒక మేఘధనస్సుతో ప్రకాశించుచున్నాడు. అతడు నేరుగా నా వైపుగా చూచి ఇలా చెప్పెను ఈ ప్రజలను విడిపించు. తరువాత అతడు వెళ్ళిపోయెను.

మరియు నేను ఇలా తలంచాను మంచిది, నేను వారిని ఎలా విడిపించగలను ? - నేను - నేను ఆ గజాలను బద్దలు కొట్టడానికి నా చేతులలో అంతశక్తిని కలిగిలేను. కావున నేను చెప్పాను ఓ నరకపు గృహమా



ఈ దర్శనములన్నియు ఇంకా నెరవేరలేదు సహో॥ బ్రాన్‌హాం గారికి కలిగిన దర్శనములలో ఈ మూడు అతిపెద్ద దర్శనములు. వేరొక సిద్ధాంతము చెప్పచున్నదేమనగా బ్రన్‌హాం గారి దర్శనమయిన గుడారపు దర్శనము Tent Vision అనునది ఆత్మ సంబంధమే గాని అక్షరార్థమైనదికాదు. వారు చెప్పచున్నదేమనగా ఇది ఇదివరకే నెరవేరియున్నది ఎందుకనగా మేఘమే ఆ గుడారమని. అయితే ఈ గుడారమనునది ఆత్మ సంబంధమైన అలంకారమా లేక వాస్తవమైనదా అని వర్తమానికుడు (దూత) ఏమి చెప్పాడో చూద్దాం.

"నేను ఎన్నడూ దానిని కలిగి లేను అయితే నా జీవితములో ఒక విషయం అతడు నాకెన్నడూ చెప్పలేదు మరియు అది ఇంకా జరగలేదు. అదేమనగా అది ఒక రకమైన భవనము లేక ఒక గుడారము అచ్చట అది ఒక భవనమువలే తయారైనది. మరియు నేను అచ్చటకు వెళ్ళి రోగుల కొరకు ప్రార్థించితిని. నాకు తెలిసినంత వరకు అది ఇంకనూ జరగలేదు. ఆ కారణము చేతనే ప్రభువు నాకు దర్శనము ద్వారా చూపించినదేమనగా ఈ పెద్ద గుడారమును ఏర్పాటు చేసుకొని 4 నుండి 6 వారాలు ఎదురు చూడమనిరి" (విఫలం కాని వాగ్ధాన వాక్యము-1964)

"మరియు ఏదో ఒకరీతిగా లేక ఇంకోరీతిగా, ప్రభువా మీరు మమ్ములను ఆ యొక్క గుడారము వద్దకు తీసుకొని పోయి ఆ దర్శనమును నెరవేర్చండి.కావున నీ చిత్తమే సిద్ధించును గాక "(ఆయనను గూర్చి సిగ్గుపడుట - 1965, పేజి-18)

"మరియు నేను చాలా కష్టముగా ఆ యొక్క ఆ గుడారములోనికి వెళ్ళవలెనని ఎదురుచూచున్నాము. అయితే అచట ఏదో ఒక అద్భుతముగా నున్నది. మరియు నేను తెలుసుకున్నదేమనగా ఆయన రాకడకు ముందుగా దీనిని ఆయన చేయబోవు చున్నాడు." (యెహోవా యీరే-1956) .

" నేను యిప్పడు ఇచ్చట నా ధర్మకర్తలతో కలసి-సమావేశమగుదును. ఒక సభను ఏర్పాటు చేయుటకు స్థలము మొ॥ విషయాలు మాట్లాడుదము. దానిని ఏర్పాటు చేయుటకు నేను ప్రేరేపింపబడినప్పడు , మనము చేయగలమో లేదోనని నేను వారిని అడుగుదును. మరి మేము అచ్చట గుడారమును ఏర్పాటు చేయలేనిచో, అచ్చటే వుండండి. మరియు ఆ బాల్‌పార్క్ మీకు తెల్సుకదా మనము అచ్చటికి కదులుదాం, ప్రభువు మమ్మును నడిపించు నట్లుగా మేము కదిలెదము మరియు నేను భావిస్తున్నదేమనగా, దేవుడు దానిని చేయబోవునని. దానిని గూర్చి నాకొక దర్శనం కలిగినదని మీకు తెలుసుకదా". (దేవునికి ఒక సేవ చేయప్రయత్నించుట -1965).

భార్యలను బయటకు తీసుకొని పోయెదరు. మరియు చిన్నపిల్లల తలలను గోడకు గుద్దించి పిమ్మట మన స్త్రీలను పాడు చేయుదురు. ఒక విషయమును మీరు చెప్పదురా? అది వారికి చెందినది. (గోడమీది చేవ్రాత-9-3-58, పేజి-19)

దర్శనములన్నియు నెరవేరినవా? లాస్‌ఏంజిల్స్ ఇంకా మునిగిపోలేదు కదా ! అమెరికా దేశము మొత్తము ఇంకా అక్కడనే ఉన్నదికదా.

"ఓ గొప్ప నగరమా, దేవదూతలనగరముగా చెప్పకొనుచున్నావు ఆకాశమంత ఎత్తుకు ఎదిగావు, నీలో అన్ని రకములైన, నీచమైన ఫ్యాషన్లను పంపి ఇతర దేశాల వారు ఇచ్చటకు వచ్చినీ యొక్క అపవిత్రతను తీసుకొని పోయి మరియు నీవు వారికి పంపించితివి. నీ యొక్క అందమైన సంఘ భవనములు, గోపురములు, మరియు నీవు చేయుచున్న ఆ మార్గము గుర్తించుకొన్నుము. ఒక దినమున నీవు ఈ సముద్రపు అడుగుభాగమునకు మునిగిపోదువుగాక! నీ యొక్క గొప్ప తేనెపట్టు నీ క్రింద నున్నది. దేవుని యొక్క ఉగ్రత నిన్ను క్రిందికి నెట్టును. (వధువును ఎంచుకొనుట-1965, అడుగుజాడలు- పేజి-679)"

నేను నాయొక్క గత వర్తమానమును జ్ఞాపకము చేసుకుంటున్నాను. అయితే నేను మరలా దాని వద్దకు వెల్లలేను అని అనుకుంటున్నాను అదేమనగా నేను చెప్పిన విషయము లాస్‌ఏంజిల్స్ పట్టణము సముద్రపు అడుగు భాగమునకు మునిగిపోతుందని మరియు **అది యోహోవా ఈలాగు సెలవిచ్చు చున్నాడు.** మరియు అది జరుగును! ఆమె పని అయిపోయింది. ఆమె కడగబడినది, ఆమె ముగించబడినది అయితే ఆ యొక్క భూకంపములు దానిని కుదుపునపుడు అది ఖచ్చితముగా జరుగును. (ఎత్తబాటు- 1965, అడుగు జాడలు-671) ఈ సంగతి జరుగుటకు మనము ఎదురు చూచుచున్నాము

"నేను చెప్పాను అంత్యకాలమునకు ముందుగానే ఇది జరుగుబోవునని. అనగా ఒక గొప్ప స్త్రీ అమెరికా దేశము పైన నిల్వబడియున్నది. ఎందు చేతననగా అమెరికా దేశము స్త్రీ తో గుర్తించబడుచున్నది. ఆమె యొక్క సంఖ్య 13 మరియు ఆమె ఒక అధ్యక్షురాలుగా ఉండవచ్చు లేక అందముగా, ఆకర్షణీయముగా ఉన్న ఆ స్త్రీ కేథలిక్ సంఘము కావచ్చు అయితే ఆమె హృదయంలో చాలా క్రూరమైనది ఆమె ఈ దేశమును కలుషితమునకు నడిపించును? (Conference Report-1960).



యేసుక్రీస్తు నామములో వారిని విడిచిపెట్టు. మరియు అరుపులు, రోధనలు, శబ్ధములు మరియు... బండలు దొర్లినట్లుగా గజాలు విరుగునట్లుగా గొప్ప గొంతులతో మేము విడిపించబడ్డాము. మేము విడిపించబడ్డాము అని చెప్పిరి. మరియు అటు పిమ్మట గట్టిగా కేక వేసాను, సహోదరుడా రాయ్ బోర్డర్స్ నీవెక్కెడ ఉన్నావు. నీవెక్కడున్నావు? దేవుడు తన ప్రజలను విడిపించుచున్నాడు ! అయితే సహోదరుడా బోర్డర్స్ నీవెక్కడనున్నావు ? నేను దానిని గూర్చి చాలా ఆశ్చర్యపడ్డాను. (క్రియలు ద్వారా వ్యక్తపరచబడిన విశ్వాసం 11.26.65 - పేజిలు : 4,5,6).

ఇప్పడు నేను మీకు అనగా పరిశుద్ధాత్మ ద్వారా నూతనముగా జన్మించిన కుమారులుగా మీకు చెప్పచున్నదేమనగా వారంతా వాక్యము ద్వారా, ప్రత్యక్షత ద్వారా బోధించుచూ శుద్ధీకరింపబడి పరిశుద్ధము గాను మరియు దేవుని యెదుట మరియు మనుష్యుల యెదుట దశాబ్ధములగా మంచి జీవితాలును జీవించిరి. ఆమేన్ ! "పెంతెకోస్తు వద్దనున్న ప్రారంభపు సంఘము (మార్కు 16 కార్యాచరణలో) దేవుని శక్తితో ఉన్నదని, సాతానుడు నిశ్చయంగా గ్రహించెను. ఆ సంఘాన్ని యేసు తన సొంత సంఘముగా హక్కును ప్రకటించుకొనును. మిగతావన్నీ అబద్ధము. అది అలా ఉండవలసియున్నది. ఇప్పడు దీనిని మీరు గమనించండి, క్రీస్తు ఆ నిజసంఘములో ఉండుట అనునది అపోస్తులుల కార్యముల గ్రంధము యొక్క కొనసాగింపు. అయితే క్రీస్తు విరోధి ఏ రీతిగా సంఘము లోనికి ప్రాకి, సంఘాన్ని అపవిత్రం చేయునో ఏ రీతిగా సంఘాన్ని నులివెచ్చగా, ఆచారపరంగా మరియు శక్తి లేనిదిగా చేయునో ప్రకటన గ్రంథం చూపించుచున్నది. సాతానుడు తన పనులను (దేవుని ప్రజలను నాశనం చేయుటకు మరియు దేవుని వాక్యమును ఏ రీతిగా బలహీనము చేయుచున్నాడో) ఈ గ్రంథం బయలుపరుచు చున్నది. మరియు వాడు అగ్ని గుండము లోనికి పడవేయుబడు సమయం వరకు ఈ గ్రంథం వివరిస్తున్నది. వాడు దీనితో పోరాటం చేయును. అతడు దీనిని ఎదుర్కొనలేడు. ప్రజలు ఒక నిజ సంఘము యొక్క నిజ ప్రత్యక్షతను పొందుకుంటారని మరియు ఆమె (వధువు) ఏమైయున్నదో మరియు దేనికోసం నిలువబడి యుండునో మరియు ఆమె ఒక అదృశ్యమైన సైన్యమువలే. గొప్ప కార్యములు చేయునని సాతానునికి తెలియును. వారు

క్రైస్తవ సంఘములలో రెండు ఆత్మల యొక్క ప్రత్యక్షతను పొందుకున్నచో మరియు దేవుని ఆత్మచేత క్రీస్తు విరోధి యొక్క ఆత్మను గ్రహించినపుడు సాతానుడు శక్తి హీనుడు. క్రీస్తు తన ప్రతీ ప్రయత్నంతో ఎడారిలో వాడిని జయించుటకు నిలువబడినప్పుడు, నేడు వాడు ఖచ్చితముగా కరిగిపోవును. **అవును సాతానుడు ప్రత్యక్షతను ద్వేషించును. కాని మనము దానిని ప్రేమిస్తున్నాము.** మన జీవితాలలో ఉన్న నిజ ప్రత్యక్షత ఎదుట పాతాళలోక ద్వారములు జయించలేవు అయితే మనమే వాటిని జయిస్తాము (సంఘకాలముల గ్రంధం 15-16 పేజీలు)".



నేను చెప్పాను, పిమ్మట మరలా చూచాను, నేను చూడగా అమెరికా దేశము ముక్కలు, ముక్కలుగాపేలి పోయినది దానిలో ఏ ఒక్కటి విడువబడలేదు. మరియు నేను ఇలా చెప్పాను.ఇప్పుడు ఇది యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు Thus Saith the Lord మరియు ఆలోచించండి! యేడు లో ఐదు దర్శనములు ఇదివరకే సంభవించినవి. సంఘము అధికారము లోనికి అనగా కథోలిక సంఘము రావలిసియున్నది. మరియు నేను చెప్పాను, నేను చూడగా అచ్చట మిగిలిన మొద్దులు, కాలిపోయినవి, బండలు బద్దలు అయినవి, మరియు సమస్త అమెరికా దేశము నిర్జన ప్రాంతముగా మారిపోయినది అనగా నేను నిలువబడిన చోట నుండి ఎంతవరకు నేను చూడలగలనో అంతవరకు నాకు ఏమీ కనిపించలేదు. (తుయతైర సంఘ కాలము, పేజి-324-326)

ఈ దర్శనము నెరవేరినదా? ఈ దర్శనము నెరవేరలేదని ఎంతమంది చెప్పగలరు? బహశా దానిని గూర్చి మనకు ఏమి తెలియదేమో. మంచిది, నేను గత రాత్రి వరకు వార్తలు వినుచున్నాను. మధ్యతూర్పుప్రాంతము లోను మరియు అమెరికాదేశము ఇంకా అచటనే ఉన్నది. అమెరికాఅధ్యక్షుడు శ్రీ బిల్‌క్లింటన్ గారు ఇశ్రాయేలీయులతోను, అరబ్బులతోను శాంతి చర్చలు కొనసాగించు చున్నారు.

గమనించండి మలాకి 4 యొక్క ప్రవక్త యొక్క వర్తమానమైన గోడమీది చేవ్రాతలో ఏమి చెప్పారో చూడండి.

స్నేహితులారా గమనించండి, ఈ యొక్క ఘడియలో అట్టి దేమీలేదు, 25ని॥ తరువాత లేక రష్యా కొరకు 10ని॥ అనగా అది దాని యొక్క సాటిలైటును ప్రయోగించి, ఈదేశముగుండా తన యొక్క క్షిపణిని పంపించి ఇలా చెప్పను. "లొంగిపొండి! లేనిచో రెండు నిముషాలలోనే మీరందరు భూడిదగా మారెదరు" వారు దానిని ఇప్పడు చేయగలరు. ఆలోచించండి, దానిని ఇప్పడే చేయగలరు. ఏమి జరగ బోవుచున్నది? విమానం వెంబడి విమానం, వాడలువెంబడి వాడలు మన భూభాగమంతయు చుట్టుకొని వారు మన అమ్మాయిలను పట్టుకొని వీధులలోనికి తోసుకుపోయి వారిని పశువులు మేకలను వధించునట్లుగా చేయుదురు. మన గృహాలలోనికి (అమెరికా గృహాల లోనికి - తెలుగు సంపాదకుడు) వారు వెళ్లి మన యొక్క

వారు ఒక గుడారమును పొందుకొనిన చో దానిని చేయగలరా? ఈ సిద్ధాంతము ఎక్కడనుండి వచ్చినదో మీరు చూడగలరని నేను నిరీక్షిస్తున్నాను. నేను ఏఒక్క సంఘమునకు గాని, వ్యతిరేకం కాదు గాని తప్పడు సిద్ధాంతమునకు మాత్రమే వ్యతిరేకిని . నేను ప్రేమతో పోరాటం చేయుచున్నదేమనగా అట్టి భిన్న బోధకుడు లేక బోధకులు వారి తప్పడు బోధలను గ్రహించి మారుమనస్సు పొందగలరని.

గతములో ఈలాగే అనేకమంది అబద్ధ ప్రవక్తలు వచ్చి వారి యొక్క అబద్ధ **సిద్ధాంతములతో** సంఘములో నున్న అనేక మందిని విశ్వాసము నుండి, దూరముగా తీసుకొని పోయిరి. **పునరుద్ధానము అనేది ఇదివరకే జరిగిపోయినది అనునది ఒక అబద్ధ సిద్ధాంతమునకు ఉదాహరణ** 2వ తిమోతి:2:18 వారు పునరుద్ధానము గతించెనని చెప్పచూ, సత్యపు విషయము తప్పిపోయి కొందరి విశ్వాసము చెరపుచున్నారు. ఇచట నేను మాట్లాడ బోవుచున్న విషయమేదనగా విలియం మారియన్ బ్రెన్హాం గారి దర్శనములన్నియు నెరవేరిపోయియున్నాయని. నాప్రశ్నఏమనగా ఇది నిజమేనా? అయితే ఎప్పడు?

మనము చూచిన మొట్టమొదటి ఆదిలో నున్న భిన్నమైన బోధకుడు సాతానుడు. వాడు దేవుని వాక్యము లోనికి చిన్న తప్పను చొప్పించి దేవుని పిల్లలందరూ మరణమగునట్లుగా చేసాడు. ఒక భిన్న భోధకుడు క్రీస్తువిరోధి ఆత్మను కలిగి యుంటాడు. క్రీస్తువిరోధి ఆత్మలను వెంబడించుట ద్వారా అనేక మంది ఆత్మలు మోసపోయి ఉన్నారు అయితే........

వారు క్రైస్తవ సంఘములో రెండు ఆత్మల యొక్క నిజప్రత్యక్షతను పొందుకొన్నచో మరియు దేవుని ఆత్మ చేత క్రీస్తు విరోధి యొక్కఆత్మను వివేచించి, దానితో పోరాడగలరని వారికి తెలిసినపుడు ఆయన ముందు సాతానుడు శక్తిహీనుడు. క్రీస్తు తన ప్రతీప్రయత్నంతో వాడిని జయించి ఎడారిగా చేయును. (సంఘకాలములు, పేజీలు-15,16)

సహో॥బ్రెన్హాంగారు ప్రపంచ సంగతులను గూర్చి ప్రజల యొక్క వ్యక్తిగత జీవితాలును గూర్చి క్రీస్తు యొక్క పరిచర్యను గూర్చి అనేకమైన దర్శనాలు చూచారు. అయితే అనేకమైన దర్శనములు ఇది వరకే నెరవేరియున్నవి. **మరియు మరికొన్ని దర్శనములు నెరవేరవలసియున్నవి. భవిష్యత్తులో ఇంకా నెరవేరవలసియున్న దర్శనములు ఏమిటో మనము చూద్దాం.**



# విషయ సూచక

**భిన్నమైన బోధ సంఖ్య : 1..................................................పేజి. నెం. 14**

"ప్రతీ కార్యాలయపు వరము (Office Gift) వారికి అనుగ్రహింపబడిన ప్రత్యక్షత పరిమాణమును బట్టి వర్తమానమును అర్థం చేసుకొనగలరు ఎందుకనగా ఏ ఒక్కరూ ఒక సిద్ధాంతము పైన తగువులాడుకోరాదు. ఎవరి సిద్ధాంతము తప్ప ఎవరి సిద్ధాంతము ఒప్ప అనే విషయం మరిచిపోయి మనమందరము ఒకరినొకరం ప్రేమించుకొందాం."

**భిన్నమైన బోధ సంఖ్య : 2..................................................పేజి. నెం. 22**

"దేవుని యొక్క రాజ్యములో ప్రవేశించుటకు, సంఘమునకు ప్రత్యక్షత మరియు చాలినంత శక్తి మనకు అవసరం లేదు. మీకు నిజమైన పరిశుద్ధాత్మ కలిగియుండి తరువాత నశించిపోవచ్చు లేక నరకముకు వెళ్లవచ్చు.

**భిన్నమైన బోధ సంఖ్య : 3 .................................................. పేజి. నెం. 29**

- **"నీవు నిజమైన పరిశుద్ధాత్మను కలిగి ఉండి తరువాత నశించిపోయి పిమ్మట నరకమునకు కూడ వెళ్ళవచ్చు."**

"మనము ఒక చిన్న **Cocklebur** ను గూర్చి సామాన్యముగా ఆలోచిస్తాము, నేను బాప్తీస్మము పొందుకున్నాను. నేను పరలోకం వెళ్లిపోతాను అని నీవు అనుకున్నంత మాత్రాన పరలోకం వెళ్లలేవు. లేదండి. నీవు దానిని కలిగి ఉండవచ్చు లేదా నీవు నిజమైన పరిశుద్ధాత్మను కలిగి ఉండి తరువాత నశించిపోయి పిమ్మట నరకమునకు కూడ వెళ్లవచ్చు. బైబిలు అలా చెప్పచున్నది." (నాయకత్వము పేజి-24)

**ఎఫేసీయులకు : 1:13& 14 "మీరును సత్యవాక్యమును, అనగా మీ రక్షణ సువార్తను విని, క్రీస్తు నందు విశ్వాసముంచి, వాగ్ధానము చేయబడిన ఆత్మ చేత ముద్రింపబడితిరి. దేవుని మహిమకు కీర్తి కలుగుటకై ఆయన సంపాదించుకొనిన ప్రజలకు విమోచనము కలుగు నిమిత్తము ఈ ఆత్మ మన స్వాస్థ్యమునకు సంచకరువుగా ఉన్నాడు.**

ఎపెసీయులకు 4:30 "దేవుని పరిశుద్ధాత్మను దు:ఖపరచకుడి. విమోచన దినము వరకు ఆయన యందు మీరు ముద్రింపబడి యున్నారు.

ప్రవక్త మాట్లాడిన పరిశుద్ధాత్మ బాప్తీస్మము అనునది. సోలోమోను దేవాలయమునకు మాదిరిగా నున్నది అచ్చట మూడు ఆవరణములు కలవు, బయట ఆవరణము, లోపల ఆవరణము మరియు దేవుడు నివశించు లోపల ఆవరణము ఇది శరీరము, ఆత్మ, ప్రాణమునకు మాదిరిగా నున్నది మీ శరీరము మీద నిజమైన పరిశుద్ధాత్మను మీరు కలిగి ఉండవచ్చు మరియు మీ తల్లి గర్భము నుండి వచ్చినప్పటి నుండి మీ ఆత్మపైన పరిశుద్ధాత్మ కలిగి ఉండవచ్చు. అయిననూ మీరు నశించిపోయి పిమ్మట నరకమునకు వెళ్లవచ్చు. ఇది ఎలా ఉన్నదంటే వర్షము నీతిమంతుల మీదను, అనీతిమంతుల మీదను పడుచున్నట్లుగా ఉన్నది అయితే నీ అంతరాత్మ (ప్రాణము) (SOUL) మాత్రము పరిశుద్ధాత్మ చేత తాకబడలేదు లేదా మార్చబడలేదు.

**నీవు ఆత్మ బాప్తీస్మమును నీ యొక్క మూడవ ఆవరనమైన ప్రాణములోనికి పొందుకొన్నచో అప్పడు నీవు నశించవు ఎందుకనగా నీ యొక్కస్వభావము మార్చబడినది గనుక.**

"నిజమైన పరిశుద్ధాత్మను మనము కలిగిఉన్నప్పడు, ప్రత్యామ్నాయమైనది మనకు ఎందుకు అవసరం? నిజ పరిశుద్ధాత్మ మానవుని ప్రాణములో గల ప్రతీ అణువును నింపగలదు మరియు మరణమా నీ ముల్లెక్కడ అని అపొ॥పౌలుచెప్పినట్లుగా మరణమునకు ఎదురుగా నిలువబడగలదు సమాధీ



# భిన్నమైన బోధ సంఖ్య : 6

సహో॥ బ్రాన్‌హాం గారు ఉగ్రత పాత్రలను, ఏడు బూరలను సర్పము యొక్క తదుపరి జాడను మరియు ఏడు ఉరుములను బయలు పరిచియున్నారు.

ఆదికాండము : "3:1" దేవుడైన యెహోవా చేసిన సమస్త భూజంతవులలో సర్పము యుక్తి గలదై యుండెను. అది ఆ స్త్రీతో ఇది నిజమా ఈ తోట చెట్లలో దేని ఫలములనైననూ మీరు తినకూడదని దేవుడు చెప్పెనా? అని అడిగెను.

ప్రకటన : 20:1 మరియు పెద్ద సంకెళ్లను చేత పట్టుకొని అగాధము యొక్క తాళపు చెవిగల యొక దేవదూత పరలోకము నుండి దిగివచ్చుట చూచితిని.

నా పేరు డానియేల్ సీబ్రాట్, నేను నీతిని ప్రసంగించే బోధకుడును. ఇంత వరకు 36 సం॥ లనుండి మలాకి 4:5-6 యొక్క పరిశుద్ధ వర్తమానమును వెంబడించుచున్న బోధకుడను. నేను పైన చెప్పబడిన భిన్న మైన బోధ నెం :6 ను తృణీకరిస్తున్నాను. అది ఏమనగా

"సహో॥ బ్రాన్‌హాం గారు ఉగ్రత పాత్రలను, ఏడు బూరలను, సర్పము యొక్క తదుపరి జాడను ఏడు ఉరుములను బయలు పరిచియున్నారు.

ఈ విషయముల మీద మలాకి 4 : 5-6 అయిన విలియం బ్రాన్‌హాం గారు ఏమి చెప్పచున్నారో చూడవలెనని నేను ఆశించుచున్నాను. ఎవరైతే ఈ సిద్ధాంతములను బోధిస్తున్నారో అట్టి వ్యక్తులను లేఖనాధారాలు గాని లేక ప్రవక్తల మాట నుండి పునాది లేదని అర్ధమగుచున్నది.

ఎ) ఉగ్రత పాత్రలు :

ప్రకటన 16:1 "మరియు మీరు పోయి దేవుని కోపముతో నిండిన ఆ యేడు పాత్రలను భూమిమీద కుమ్మరించుడని ఆలయములో నుండి గొప్ప స్వరము ఆ యేడుగురు దేవదూతలతో చెప్పగా వింటిని".

సహో॥ బ్రన్‌హాం గారు ఈ పాత్రలను బయలుపరిచారా? ఎప్పడు? అది నిజమేనా? ఎప్పడు? ఇప్పడు దీనిని గూర్చి సహో॥ బ్రాన్‌హాం గారిని మాటలాడించెదను. నేను దీనిని గూర్చి నేను మాటాలాడే కన్నా ఆయనే మాట్లాడాలనేది మంచిది.

గృహాలు కర్మాగారాలు మరియు ఇతర భవనములన్నియు కృశించిపోయినవి. వాహనములన్నియు చెల్లా చెదురుగా పడిపోయినవి. వృక్షములన్నియు కాలిపోయెను,ఆహారము నిచ్చు పచ్చనిచెట్లు మాడిపోయెను. ధాన్యములు, గోధుములు ఎండుగడ్డిగా కాలిపోయెను.బాంబుపడిన ప్రదేశమునుండి మూడు మైళ్ళు దూరమువరకు (5కి॥ మీ॥ ఇంచుమించుగా) ఏదియు జీవముతో జీవిగా మిగలలేదు. బలహీనముగా కట్టబడిన గృహములు పేకముక్కలుగా పడిపోయినవి. చనిపోక మిగిలిన కొంతమంది మంటల మధ్యలో చిక్కుకొనిరి."

అచ్చట ఏమిజరిగినదో వివరించుటకు అది ఒక భయంకరమైన వివరణ. ఆకాశం నుండి అగ్ని దిగివచ్చునట్లుగా ఇది ఒక అద్భుతములాంటిదిగా ఉన్నది. అది దానిని 1945 లో చేసెను. ఆ బాంబును ప్రయోగించినపుడు అది ఎందుకు అలా చేసెను అనగా ప్రపంచపు శక్తిని పొందుకొని అందరిలోను గొప్ప దానిగా పేరు తెచ్చుకొని, ప్రపంచ సంఘ శాఖల సమాఖ్యను ఏర్పరచుకొని ఆ మృగమునకు ఒక ప్రతిమగా తయారు చేసుకొన్నది.

నేడు ఆమెరికా దేశము, భూమి మీదనున్న దేశములకన్నా శక్తివంతమైన దేశము. ఆయుధ సంపత్తిలో అది శక్తి వంతమయినది, సైన్య సమూహం లో అది శక్తి వంతమయినది, సాంకేతిక పరిజ్ఞానములోను ఆర్థిక విషయాల్లోను అది శక్తి వంతమయినది.

భిన్నమైన బోధనలను ప్రచారం చేయుచున్న ఈ సహోదరులు మరియు వారిని వెంబడించుచున్న మిగతా వారు కూడా మోసగింపబడ్డారు. వారు దెయ్యం చేత అభిషేకించబడియున్నారు.. వారు వారి యొక్క తప్ప నుండి బయటకు రావచ్చు. మరియు సత్యమునకు తిరిగి మార్పు చెందగలరు.

సహోదరులారా, పెంతెకోస్తు దినమున ఆకాశమునుండి అగ్ని పడిన రీతిగా ఇంకోకసారి ఈ భూమి మీదికి అగ్ని పడబోవుచున్నది. అప్పడు యేసుతో స్త్రీలు, మరియు పురుషులు ఉన్నారని తెలియబడును. కొంతమంది ప్రజలు ప్రభువైన యేసు క్రీస్తుతో ప్రస్తుతం కూడా ఉన్నారని ప్రపంచం తెలుసుకొనేటట్లు ఆయన వేరే విధమైన అగ్నిని ఆకాశం నుండి ఒక బలమైన వేగముగావీచు ధ్వని వంటి అగ్నిని తన పిల్లల మీదకు పంపించబోవుచున్నాడు.



నీ విజయమెక్కడ? అయతే మన ప్రభువైన యేసుక్రీస్తు ద్వారా మనకు విజయమును అను గ్రహించుచున్న దేవునికి వందనములు. సహోదరుడా, నీలో ఉన్న పరిశుద్ధ దాహమును అదియే తీరుస్తుంది. అది ఒక అనుభవము (దాహం, పేరా-141).

"గట్టిగా ఏడ్వటం, వణికిపోవటం, లేక భాషలతో మాట్లాడటం లేక మరి ఏ రకమైన ఉద్రేకములను కలిగి ఉండటమే పరిశుద్ధాత్మ బాప్తీస్మమని "నేను నమ్మను" వారు ఇప్పడు సరిగా ఉన్నారు. చూచారా ? వారికి మాత్రం ఆ విషయాలు సరిగా యున్నాయి. చూచారా ? వారికి మాత్రం అవి సరిగా నున్నవి అయితే దెయ్యము ఒక వాస్తవమైన విషయాన్ని వక్రీకరించగలదు. **అయితే పరిశుద్ధాత్మ అనగా దైవము - దేవుడు మనిషిలో నివశిస్తుండటం** అది ఉద్రేకం కన్నా ఎక్కువైనది, అది భాషలు మాట్లాడుట కన్నా ఎక్కువైనది. అది ఆత్మల శబ్ధం చేయుట - కన్నా శక్తియైనది అది రోధించుట కన్నా ఎక్కువైనది, సంఘంలో చేరుట కన్నా ఎక్కువైనది అది దేవుడు మనిషిలో జీవించటం. దేవుడు తనకు తానుగానే ఆ వ్యక్తిలోనికి నివాసముగా వచ్చి మాట్లాడుట. అది దేవుడు మాట్లాడినట్లుగానే ఉంటుంది. అదియే యేసుక్రీస్తు సంఘము. (నిజ సాక్షుల యొక్క సాక్ష్యము - 1961).

"మీరు ఎలా సంఘములో చేరగలరు ? చేతులు కలపటం ద్వారా? మీ పేరును పుస్తకంలో వ్రాసుకొను ద్వారానా ? ఒకే ఆత్మ ద్వారా, మనమందరం ఒకే శరీరములోనికి బాప్తీస్మం పొందితిమి, అదియే సంఘము, ఎలా ? పరిశుద్ధాత్మ బాప్తీస్మం ద్వారా క్రీస్తు యొక్క శరీరములోనికి మనము ముద్రించబడియున్నాము. ఎంతకాలము? నీ యొక్క విమోచనదినము వరకు (ఎఫెసీ 4:30) మీరు పరిశుద్ధాత్మను దుఃఖపరచకుడి ఏలయనగా మీ విమోచన దినము వరకు ఆయన యందు మీరు ముద్రింపబడితిరి. మీ విమోచన దినము వరకు ముద్రింపబడుట. ఇప్పడు ఖచ్చితముగా అదియే పరిశుద్ధాత్మ. (ప్రశ్నలు & జవాబులు - సి.ఓ.డి - పేజి 387).

పరిశుద్ధాత్మ అనగా లోపల నివశించే దైవము. నీ యొక్క మాట ఆయన మాటలా ఉంటుంది. (ఉపేక్ష చేయబడిన ఆ నిజమైన సూచన పేజి - 36,37).

"మారు మనస్సు పొందటం మీ యొక్క విధి. బాప్తీస్మం పొందటం మీ యొక్క విధి. అటు తరువాత అచ్చట నుండి మిమ్ములను తీసుకుని వెళ్లి నడిపించటం మార్గదర్శి యొక్క విధి అనగా అతడు మిమ్ములను సద్గుణము నుండి జ్ఞానమునకును, పిమ్మట ఆశానిగ్రహమునకు, సహనమునకును, పిమ్మట దైవభక్తికును, ఆ తర్వాత సహోదరప్రేమకును నడిపించి చివరిగా పరిశుద్ధాత్మకు, మిమ్ములను నడిపించును. చూచారా. అప్పడు నీవు దేవుని పరిపూర్ణ స్వరూపము కాగలవు దేవుని యొక్క ఒక నిజమైన పురుషునివి, స్త్రీవి కాగలవు. క్రీస్తులో లంగరు వేయబడినట్లుగా" (ఒక మార్గదర్శి, పేజి - 20).

సహో॥ బ్రెన్‌హాంగారు పరిశుద్ధాత్మ గూర్చి ఆ వాక్యం చెప్పినపుడు ఆయన ఎఫెసీ 4 : 30 లో నున్న పెంతెకోస్తు ముద్ర గూర్చి మాట్లాడుట లేదు అయితే 1906లో పెంతెకోస్తు మాదిరిగా పిలువబడిన ఆత్మ యొక్క కుమ్మరింపును పొందుకొను ప్రజలను గూర్చి ఆయన మాట్లాడుచున్నాడు. అయితే భిన్నమైన బోధకులు ప్రవక్త యొక్క మాటలను తప్పగా ఉపయోగిస్తూ, మనము పరిశుద్ధాత్మను కలిగియున్నాము గనుక మరలా నిజమైన పెంతెకోస్తు వద్దకు వెళ్లనవసరం లేదంటున్నారు ఎందుకనగా దానిని కలిగి ఉన్నా సరే నరకానికి వెళ్లిపోతాను కదా అని వారి అభిప్రాయం. అయితే అది అసాధ్యం ప్రియులారా !

ఎఫెసియులకు : 4:30 "దేవుని పరిశుద్ధాత్మను దు:ఖపరచకుడి, విమోచనా దినము వరకు ఆయన యందు మీరు ముద్రింపబడియున్నారు.



గొఱ్ఱెపిల్ల వంటి రెండు కొమ్ములుండెను. అవి ఏమనగా అది ఒక గేదె, దున్న లాంటి అమెరికా. అది మొదట మతస్వేచ్ఛను ప్రకటించినది. అనగా గొఱ్ఱెపిల్ల వలె నటించినది, అది గొఱ్ఱెపిల్ల వలె మాట్లాడినది అయితే గుర్తించుకొనండి అది పాతకాలపు గొఱ్ఱెవలె లేదు. ఇది ఒకప్పడు గొఱ్ఱెవలె ఉన్నది. ఆ దేశమునకు 150 సం॥ రాల వయస్సు ఉన్నది. అమెరికా ఒక పొట్టేళ్ళు కాదు గాని ఒక గొఱ్ఱెపిల్ల అనగా ఆది ఒక యవ్వన దేశము. దానికి శక్తి మరియు అధికారము ఉన్నప్పటికి, అమెరికా ఒక గొఱ్ఱెపిల్ల.

మరియు అది మొదట గొఱ్ఱెపిల్ల కున్న అధికారపు చేష్టలన్నియు దాని యెదుట చేయుచు ఘటసర్పము వలే మాట్లాడుచున్నది. అది సర్పము మరియు దెయ్యము చేత అభిషేకించబడినది. అది తనకున్న దెయ్యపు అధికారమును శక్తిని మాట్లాడుచున్నది గాని పరిశుద్ధాత్మ శక్తి తో కాదు.మరియు భూమిమీదనున్న జనులందరని ఆ మొదటి మృగము యొక్క చావుదెబ్బ మానిపోయెను మరియు అది ఆకాశము నుండిఅగ్ని వచ్చురీతిగా గొప్ప సూచనలు చేయుచున్నది. దాని అర్థమేమనగా హిరోషిమా,నాగసాకిల పైన బాంబులుపడటం ఈ దేశము అధికమైన తెలివితేటలు, మేధస్సు కలిగి సమస్త దేశములను మోసం చేయుచున్నది.

కావున నా ప్రియమైన సహోదరులారా ఆకాశం నుండి అగ్నిని రప్పించుచున్న ఈ మృగము పోప్ మాత్రము కాదు అలాగే అబద్ధపు అభిషక్తులు కూడా కాదు అయితే అది అమెరికా దేశమైయున్నది.

◆ **హిరోషిమా,పైన బాంబు ప్రయోగించబడినపుడు ప్రత్యక్షసాక్షి యొక్క సాక్ష్యం :-**

"అకస్మాత్తుగా ఆకాశములో ప్రకాశమైనటువంటి, ఎర్రటి, గులాబిలాంటి వెలుగు కన్పించినది, అది ఒక అసాధారణమైన కంపనం వలె ఊపిరాడకుండ చేయు ఒక రకమైన తరంగం దాని వెంటనే వచ్చి, గొప్ప వేడి మరియు మార్గమంతటగుండా గాలి దానినంతటిని వ్యాపింపచేసెను. కొన్ని క్షణాలలో వేలాదిమంది ప్రజలు వీధులలోను, తోటలలోను మరియు పట్టణ కేంద్రాలలోను బలమైన వేడి ద్వారా మరియు పొగ ద్వారాకాలిపోయిరి అక్కడక్కడే అనేకమంది మృతి చెందిరి.

మిగతావారు నేలమీదపడి వారికి కలిగిన గాయముల నొప్పులచేత ఏడవసాగిరి. ప్రతీది కూడా విస్ఫోటనం మూలముగా అలాజరిగినది. గోడలు,

గొఱ్ఱె పిల్ల అయితే ఈ దేశము కేవలం 150 సం॥లు వయస్సు కలిగియున్నది. మీకు తెలుసు అది ఒక గొఱ్ఱెపిల్ల వలే ప్రారంభమయినదని పిమ్మట అది ఒక ఘటసర్పము వలే మాట్లాడినది. ఘటసర్పము కలిగి ఉన్న అధికారమంతయు దాని ముందు చేయుచున్నది......(అణుబాంబు,హైడ్రోజన్ బాంబు, తెలివైన జ్ఞానమైన దేశమది మరియు ఇటువంటి విషయముల ద్వారా సమస్త దేశమును మోసగించుచున్నది.) (మృగము యొక్క ముద్ర- 1954)"

భిన్నమైన బోధకులు చెప్పుచున్నదేమనగా ప్రకటన 13:13 నెరవేర్పు కొరకు అనేకమంది సహోదరులు చూస్తున్నారు. అయితే అవి పోప్‌లో నెరవేరినవి కొంతమంది మరియు సువార్తికుడైన బెన్నీహిన్ లో నెరవేరినదని మరికొంతమంది. అయితే నేను వాక్యము ద్వారా పరిశీలించినపుడు వారిని అబద్ధీకులుగా కనుగొన్నాను. బెన్నీహిన్ గారి ద్వారా చేయబడు ఏ యొక్క సూచనలు, అద్భుతములు, అన్నీ అబద్ధములు.

మనము ఇప్పడు ప్రవచనమును చదువుకొందాము"మరియు నేను చూడగా ఇదిగో వేరొక మృగమున్నది. రోమన్‌కేథలిక్ చర్చికి ముందుగా ఒక మృగము ఉన్నట్లు గా ప్రవక్త చెప్పియున్నారు.అతడు చెప్పినదేమనగా ప్రకటన 13 లో ఉన్న మృగమునకు చావుదెబ్బ తగిలెను గాని అది మరలాఅన్య రోమ్ లో జీవించి తన శక్తిని కోల్పోయి పిమ్మట ఆ అధికారమును పోప్ ల యొక్క రోమ్ లో పొందుకొన్నది.

ఘటసర్పము వలె మాట్లాడుచు, గొఱ్ఱెపిల్ల వంటి రెండు కొమ్ములు కలిగిన వేరొక మృగము కలదు. అయితే ఇది ఆ మొదటి మృగమునకున్న అధికారపు చేష్టలన్నియు చేయుచున్నది. ఈ మృగమే  ఆకాశము నుండి అగ్నిని క్రిందికు తీసుకువచ్చుచున్నటువంటిది. అయితే వారు చెప్పుచున్నదేమనగా దీనిని చేయుచున్నది పోప్ అని.

ప్రకటన 13:11 అనునది (United States of America) మరియు ఇదియే రాబోవుచున్నటువంటి ప్రపంచ సంఘశాఖల సమాఖ్యను కూడ గట్టబోవుచున్నది.

మరియు ఇదిగో భూమిలో నుండి ఒక మృగము వచ్చుట చూచితిని అనగా భూమిలో నుండి పైకి వచ్చెను. విశాలమైన జన సమూహాములు అనగా నీరు అని అర్థం. ప్రజలు లేనిది ఏదనగా అది అమెరికా దేశము. దానికి



## భిన్నమైన భోద నెం : 3

**"ఏదేనుకు తిరిగి వెళ్లటం అనగా ఆదిలోనికి తిరిగి వెళ్లటం అని అర్థం అంతేగాని పెంతేకోస్తుకు తిరిగి వెళ్లుట అని అర్థం కాదు".**

యూదా 1:1-4" యేసుక్రీస్తు దాసుడును, యాకోబు సహోదరుడునైన యూదా, తండ్రియైన దేవునియందు ప్రేమింపబడి, యేసుక్రీస్తు నందు భద్రము చేయబడి పిలువబడినవారికి శుభమని చెప్పి వ్రాయునది. మీకు కనికరమును సమాధానమును ప్రేమయు విస్తరించును గాక, ప్రియులారా, మనకందరికి కలిగెడు రక్షణను గూర్చి మీకు వ్రాయవలెనని విశేషాశక్తి గలవాడినై, ప్రతయ్నపడుపడుచుండగా,  పరిశుద్ధులకు ఒక్కసారే అప్పగింపబడిన బోధ నిమిత్తం మీరు పోరాడవలెనని మిమ్మును వేడుకొనుచు మీకు వ్రాయవలసి వచ్చెను. ఏలయనగా కొందరు రహస్యముగా జొరబడియున్నారు. వారు భక్తిహీనులై, మన దేవుని కృపను కామతురత్వమునకు దుర్వినియోగపరచుచు, మన అద్వితీయ నాధుడును, ప్రభువునైన యేసుక్రీస్తును విసర్జించుచున్నారు. ఈ తీర్పు పొందుటకు వారు పూర్వమందే సూచింపబడినవారు.

నా పేరు ఫిలిప్ రామ్‌కుమార్, నేను గత 28సం॥ల నుండి విలియం బ్రెన్‌హాం గారి వర్తమానమును వెంబడిస్తున్న బోధకుడును. నేను ఇప్పడు మలాకి 4 యొక్క వర్తమానము మీదను మరియు దేవుని యొక్క వర్తమానము మీదను ఉన్న తప్పడు  భావనలను వివరించబోవుచున్నాను. భిన్నమైన బోధ నెం. 3 అయిన 'ఏదేనుకు తిరిగి వెళ్ళటం అనగా ఆదిలోనికి తిరిగి వెళ్ళటం అని అర్థం అంతే గాని పెంతెకోస్తుకు తిరిగివెళ్ళుట అని అర్థం కాదు" దీనిని నేను తప్ప అని నిరూపించబోవుచున్నాను.

గమనించండి, ఈ సిద్ధాంతమునకు మద్దతు ఇవ్వటానికి బైబిలు లేఖనాలు గాని, ప్రవక్త వర్తమానములు గాని ఏమీలేవు ఎందకు? ఎందుచేతనగా ఈ సిద్ధాంతము "ఏదేనుకు తిరిగి వెళ్ళటం అనగా ప్రారంభమునకు తిరిగి వెళ్ళటం అని అర్థం అంతేగాని ప్రారంభపు పెంతెకోస్తుకు వెళ్ళటం కాదు అనుదానికి లేఖనములు గాని, వర్తమానములు గాని మద్దతు ఇవ్వటం లేదు. దేవుని యొక్క వాక్యముతో దీనిని చూసుకొన్నప్పడు ఇది పెద్ద తప్పిదము. అంత్యకాలపు వధువు యొక్క వాగ్ధానమైన (అపో॥కా॥ 2వ

అధ్యాయము)ను దొంగిలించుటకును ఇది దెయ్యం యొక్క సిద్ధాంతమైయున్నది.

హెబ్రీ :4:1 "ఆయన యొక్క విశ్రాంతిలో ప్రవేశించుదుము అను వాగ్ధానము ఇంకా నిలిచియుండగా, మీలో ఎవడైననూ ఒకవేళ ఆ వాగ్ధానము పొందకుండా తప్పిపోవునేమో అని భయము కలిగియుందుము".

"అది నూతనముగా జన్మించిన సంఘములోనికి కదులునపుడు, అది శక్తితోను, మరియు దాని యొక్క స్వభావమైన బల ప్రదర్శనతోను వచ్చును. దేవుని యొక్క వాక్యము యొక్క ఆదరణకర్త మనలో ఉండును. మనము పెంతెకోస్తు వద్దకు తిరిగి వెళ్ళవలెను, మనము ఆదరణకర్త వద్దకు తిరిగి వెళ్ళవలెను". (ఆదరణ కర్త -1961).

"ఆ కారణము చేతనే నేను నమ్ముచున్నాను అదేమనగా వధువు బయటకు పిలువబడినపుడు ఎన్నిక చేయబడినవారు ఆ జీవ గ్రంధములో ఉన్నప్పడు, పై నుండి ఒక బలమైన ధ్వని రాబోవుచున్నది అప్పడు వధువు లోనికి పరిశుద్ధాత్మ బాప్తీస్మము ద్వారా మనము చేర్చబడుచున్నాము పిమ్మట ఆమెను ఆ పరిశుద్ధాత్మ ఎత్తబడు కృప ద్వారా భూమి మీద నుండి పైకి తీసుకొనిపోవును. దేవుడు దానిని వాగ్ధానం చేసెను." (మూడు రకములైన విశ్వాసులు - పేజి 15).

మనము మరలా నిజ పెంతెకోస్తుకు వెళ్ళజాలము అని ఎవరైనా అవిశ్వాసపడినచో ఆ వాగ్ధానమును వారు పొందుకొన లేరు. అతడు ఈ సిద్ధాంతము ద్వారా ఆ వాగ్ధానమును పొందుకున్న మనలను దొంగిలించుటకు వస్తున్నారు, మరియు మనలను శ్రమకాలమునకు తీసుకొని పోవుటకు వస్తున్నాడు. అయితే మనము విశ్వాసమును రక్షించువారము.

ఇప్పడు లేఖనములలో అనేకమైన ప్రారంభములు (ఆది) కలవు

* **ఆదికాండము : 1 : 1 "ఆదియందు దేవుడు భూమ్యాకాశములను"**
* **యోహాను : 1 : 1 "ఆదియందు వాక్యముండెను...**
* **లూకా : 24 : 47-49 యెరూషలేము మొదలుకొని సమస్త జనములలో ఆయన పేరట మారుమనస్సును పాపక్షమాపణయు ... నా తండ్రి వాగ్ధానం చేసినది మీ మీదికి పంపుచున్నాను, మీరు పై నుండి శక్తి పొందు వరకు పట్టణములో నిలిచియుండుడి........"**



అన్ని సంఘాలను సమాఖ్యగా చేయుచున్నది (W.C.C) ప్రొ.స.శా.స ఎవరు సేవ చేయాలి. ఎవరు సేవ చేయరాదు అనే విషయంలో సేవకులకు లైసెన్సు ఇచ్చుటకు ఇతనికి అధికారం కలదు మరియు R.C.M సంఘముతో అనుబంధం అవటానికి ఇతడు లేక ఈ దేశము ప్రజలను పురిగొల్పుచున్నది. అలా చేరని వారిని చంపెదరు దాని ముందునున్నటువంటి మృగమునకు ఆరాధన చేయుటకు పురి గొల్పుచున్నది.

కావున ప్రకటన 13:13 లో ఉన్న అతడు లేక అది అనునది ఆకాశమునుండి అగ్నిని తీసుకొనివచ్చు ఏ సువార్తికుడు గాని, పోప్ గాని కాదు.

దీనిని గూర్చి సహో ॥ బ్రన్‌హాం గారు ఏమి చెప్పెనో చూద్దాం:

"గుర్తించుకొనండి ఆ మృగమునకు ఆప్రతిమ తయారు చేయబడెను అని బైబిల్ లో చెప్పబడెను.మరియు ఆ అమెరికా దేశము యొక్క సంఖ్య 13 గా నున్నది. ఇది ప్రారంభంలో 13 రాష్ట్రాలతో, 13-వలసలతోను, 13 నక్షత్రములతోను, 13 గీతలతోను ప్రారంభమయినది.మరియు 13 ఒక స్త్రీకి గురుతుగా నున్నది మరియు అది ప్రకటన 13వ అధ్యాయం లో కనబడుచున్నది. మొదట గా అది ఒక గొఱ్ఱెపిల్ల,సాత్వికముగా, స్వాతంత్రము కోసం మాట్లాడినది, మత స్వేచ్ఛ కోసం చెప్పినది మొ॥ పిమ్మట అది శక్తి ని పొందుకొని ఘటసర్పము కలిగియున్న శక్తిని దానికి ముందుగా ప్రదర్శించుచున్నది. (బూరల పండుగ-1964)

"మరియు ఇదిగో నేను చూడగా భూమి లో నుండి (జలములలో నుండి కాదు) బయటకు వచ్చు ఈ క్రూర మృగము పిమ్మట ఆ దట్టమైన జన సమూహములు నీటికి మాదిరి అయితే ఇచట ప్రజలు లేరు (భూమి అనగా అమెరికా సంయుక్త రాష్ట్రములు) మరియు దానికి గొఱ్ఱెపిల్ల వంటి రెండు కొమ్ములుండెను... గొఱ్ఱె పిల్లలాంటి రెండు కొమ్ములుండెను కాని అది గొఱ్ఱె పిల్లకాదు దాని అర్ధమేమిటి అదియే మన యొక్క అమెరికా గేదె. ఖచ్చితంగా, చూచారా, అక్కడ దానికి గొఱ్ఱె పిల్లలాంటి రెండు కొమ్ములుండెను. పిమ్మట అతడు ఏమి చేసెను? అతడు మతస్వేచ్ఛను ప్రవేశ పెట్టెను అనగా అది గొఱ్ఱె పిల్ల వలె నటించెను. అతడు గొఱ్ఱెపిల్ల వలే మాట్లాడెను అయితే గమనించండి అతడు ప్రాచీన పొట్టేళ్ళు వలే మార్పు చెందలేదు, అతడు ఒక

ఇంకొకటి భూమిలో నుండి పైకి వచ్చునటువంటిది. మృగము అనగా శక్తికి సాదృశ్యము. ఈ రెండు మృగాలు కూడా దెయ్యపు అధికారానికి సాదృశ్యము. సముద్రము లేక జలములలో నుండి పైకి వచ్చు ఈ మృగము భూమి మీద రోమన్ కేథలిక్ యొక్క జనసమూహాముల నుండి లేచు ఒక మృగము. అది గొప్ప సూచనలు చేయుచు మనుష్యుల దృష్టి యెదుట ఆకాశము నుండి అగ్నిని క్రిందికి తీసుకువచ్చుచున్నది. అతడు ఎవరు?

ప్రకటన 12:16లో స్త్రీకి సహాయపడినవాడు అతడే. చీకటి కాలముల గుండా క్రైస్తవ సంఘము రోమ్ ద్వారా హింసించబడినపుడు 1620వ సం॥ లో "మే" మాసంలో ఐరోపా నుండి వలసపోయి క్రొత్త భూమిని కనుగొనెను. ఆ సమయంలో ఆమెరికా అనాగరికముగా, ఫలించని భూమిగా వుండేది. ప్రకటన: 12 : 6 లో ఉన్నది కూడ ఆమెయే. ప్రకటన :13:13లో వ్రాయబడిన "అది" లేక "అతడు" ఒక్కటే. అది అనగా ఆ దేశము ఆకాశము నుండి భూమి మీదికి అగ్నిని రప్పించుచున్నది. అతడు లేక అది అమెరికా అదియే సర్వప్రపంచమును మోసం చేయుచున్నది అనగా రెండవ ప్రపంచ యుద్ధ కాలంలో జపాన్ పట్టణములైన హీరోషిమా, నాగసాకి లపై అణుబాంబులను ప్రయోగించి లక్షా అరవైవేల మందిని చంపినది.

విస్తారమైన జలములు (జనములు) లో నుండి పైకి వచ్చు ఈ మృగము ప్రకటన : 17 : 15 రోమ్ అయి ఉన్నది ఇది ఎర్రని ఘట సర్పమైన దెయ్యం నుండి అధికారపు శక్తిని పొందుకొనెను. ఆ మృగము లేక దెయ్యములో ఉన్నటు వంటి శక్తి లేక అధికారం ఒక వ్యక్తి లోనికి ఇవ్వబడినది అతడే పోప్.

ప్రకటన 13 : 11 లో ఉన్నటువంటి వేరొక రెండవ మృగము దానికి గొఱ్ఱె పిల్ల వంటి రెండు కొమ్ములు దానికుండెను మరియు అది ఘటసర్పము వలె మాట్లాడెను. మరియు మొదటి మృగమునకున్న అధికారపు చేష్టలన్నియు అది దీని యెదుట చేయుచున్నది. అయితే ఆకాశము నుండి అగ్నిని తీసుకువచ్చుచున్నది. అతడు లేక అది సమస్త సంఘపు ప్రజలను ఒక శరీరముగా సమకూర్చి అన్ని మతములను ఒకే మతముగా చేయుటకు సలహా ఇచ్చుచున్నది. అమెరికా లో ఏర్పడు ఈ ప్రజల యొక్క ఏక శరీరము అనునది ఆ పెద్ద మృగమునకు ఒక ప్రతిమగా నున్నది. మరియు ఈ ప్రతిమ (అనగా ఆమెరికా దేశము - తెలుగు సంపాదకుడు) ప్రపంచములో ఉన్నటువంటి



ఇది అపో॥ కా॥ 2వ అధ్యాయములో ఏమి జరిగినదో అదియే, వారందరూ పరిశుద్ధాత్మ చేత నింపబడినారు. పెంతెకోస్తు దినమున పరిశుద్ధాత్మ క్రుమ్మరింపు ద్వారా ఏర్పడిన సంఘమే, నిజమైన దేవుని సంఘము. కావున ప్రారంభమునకు తిరిగి వెళ్లటం పిమ్మట ఏదేనుకు తిరిగి వెళ్లటం. కావున పైన చెప్పబడిన భిన్నబోధన నెం. 3 అనేది దెయ్యం యొక్క భిన్న సిద్ధాంతము అనగా పెంతెకోస్తు మరలా రాదు అని భిన్న బోధకుడు వివరించటం ద్వారా మన కొరకు వాగ్ధానం చేయబడిన దానిని (పరిశుద్ధాత్మను) దొంగిలించటమే అవుతుంది.

అపో॥ 2 : 39 ఈ వాగ్ధానము మీకును, మీ పిల్లలకును దూరస్థులందరికి అనగా ప్రభువైన మన దేవుడు తన యొద్దకు పిలిచిన వారందరికి చెందును.

యేసుక్రీస్తు యొక్క సంఘము పెంతెకోస్తు వద్ద ప్రారంభమైన మొట్టమొదట సంఘము చీకటి కాలముల గుండా నాశనమైనది పిమ్మట దేవుడు మలాకి 4లో నున్న సహో॥ బ్రాన్‌హాం గారిని పంపి సంఘమును పునరుర్ధరించి దాని ప్రారంభమునకు తీసుకొని వెళ్లెను. ఆమె తమ ప్రారంభపు (ఆది) స్థితిలో నుండి పడిపోయినది - ఆమె పెంతెకోస్తు వద్ద నుండి పడిపోయినది **కావున ఆమె ఎక్కడైతే పడిపోయినదో ఆ ప్రారంభపు పెంతెకోస్తుకు మరలా వెళ్లవలసియున్నది (ఇచట ఆమె అనగా సంఘము - తెలుగు సంపా.)**

"ఇప్పుడు మొట్టమొదటి లేక ప్రారంభపు సంఘము అనునది దేవుడు తనకు తానుగానే ఆమెలోనికి రావటం ద్వారా ప్రారంభమయినది. వాక్యము మారదు లేక మారజాలదు ఏలయనగా వాక్యమే దేవుడు॥. (సంఘకాలముల గ్రంధము పేజి, 66).

వాక్యము మారజాలనిది కావున ఏదేనుకు తిరిగి వెళ్లటం అనగా ఆదిలోనికి తిరిగి వెళ్లటం అంతేగాని పెంతెకోస్తుకు తిరిగి వెళ్లటం కాదు అనే బోధ వాక్యమును మార్చుటే అవుతుంది. ఇది క్రీస్తు విరోధి సిద్ధాంతము.

గలతీ 1 : 6-9 "క్రీస్తు కృపను బట్టి మిమ్మును పిలిచిన వానిని విడిచి భిన్నమైన సువార్త తట్టుకు మీరింత త్వరగా తిరిగిపోవుట చూడగా నాకాశ్చర్యమగుచున్నది. అది మరియొక సువార్తకాదు గాని, క్రీస్తు సువార్తను

చెరపగోరి మిమ్మును కలవరపరచువారు కొందరున్నారు. మేము మీకు ప్రకటించిన సువార్తగాక మరియొక సువార్తను మేమైననూ పరలోకము నుండి వచ్చిన యొక దూతయైననూ మీకు ప్రకటించిన యెడల అతడు శాపగ్రస్తుడవును గాక మేమిది వరకు చెప్పిన ప్రకారమిప్పుడును మరలా చెప్పుచున్నాము మీరు అంగీకరించిన సువార్తగాక మరియొకటి మీకు ప్రకటించిన యెడల అతడు శాపగ్రస్తుడవును గాక”

“ఆ రీతిగా పెంతెకొస్తు వద్ద నున్న సంఘము నిలకడ గల సంఘము అదియే నిజమైన మాదిరి, అది ఒక విధానము దానికి తప్ప వేరే విధానము లేదు. పండితులు ఏమి చెప్పచున్నారో మనకు అవసరం లేదు. దేవుడు ఆ విధానాన్ని మార్చజాలడు. పెంతుకోస్తు వద్ద దేవుడు ఏమి చేసేనో, సంఘకాలములు సంపూర్తి యగువరకు ఆయన దానినే చేయవలసియున్నాడు.

ఏ నిజసంఘమైన పెంతుకోస్తు వద్దనున్న ప్రారంభపు సంఘము వలె ఉండుటకు ప్రయత్నించవలెను. నేటి నిజసంఘము సుమారుగా ఆ ప్రారంభపు సంఘముగా ఉండుటకు ప్రయత్నించుచున్నది. మీరు ప్రారంభం నుండి పని చేయవలసియున్నారు. ఇష్టము ఇష్టమును ఉత్పత్తి చేసిన రీతిగా నిజ సంఘము ఎల్లప్పడునూ పెంతెకోస్తు వద్ద తన స్థాపకుడు యొక్క అడుగు జాడలను వెంబడిస్తుంది. ఈ తాళపు చెవి ద్వారా ఇది సాధారణముగా చాలా అద్భుతముగా పరిశుద్ధాత్మ సహాయం ద్వారా ప్రకటన గ్రంథమును నేను ధ్యానించగలను మరియు దానికి సంబంధించిన చరిత్రను, సంఘకాలములు, వర్తమానికులు, సంఘకాలముల యొక్క సమయము మరియు పెంతెకోస్తు నుండి సంఘకాలముల ముగింపు వరకు దేవుని ఉద్దేశమును నేరవెర్చగలను (సంఘకాలములు, పేజి67,68).

**✳ సంఘము యొక్క జననము పెంతెకోస్తు వద్ద జరిగినది (సంఘకాలముల గ్రంథము పేజి : 366)**

“ఈ కాలము 20వ శతాబ్ధపు మలుపులో ప్రారంభమయినది. మరియు ఇది పెంతెకోస్తు వద్ద నిజసంఘము వలె ఆ కాలము వరకు వెళ్ళవలసియున్నది (సంఘకాలముల గ్రంధము పేజి, 377)



## భిన్నమైన బోధ సంఖ్య : 5

“ప్రకటన : 13:13 నెరవేరియున్నది అదేదనగా నేడు భూమి మీదికి ఆకాశం నుండి అగ్నిని దిగివచ్చునట్లుగా చేయుచున్నది పోప్ మరియు కొంత మంది అబద్ధపు అభిషిక్తులు.”

ప్రకటన : 13:11-14 మరియు భూమిలో నుండి మరియొక క్రూరమృగము పైకి వచ్చుట చూచితిని. గొఱ్ఱె పిల్ల కొమ్ము వంటి రెండు కొమ్ములు దానికుండెను. అది ఘట సర్పము వలే మాట్లాడుచుండెను. అది ఆ మొదటి క్రూర మృగమునకున్న అధికారపు చేష్టలన్నియు దాని యెదుట చేయుచున్నది మరియు చావు దెబ్బ తగిలి బాగుపడియున్న ఆ మొదటి మృగమునకు, భూమియు దానిలో నివశించువారును నమస్కారము చేయునట్లు అది బలవంతము చేయుచున్నది. అది ఆకాశము నుండి భూమికి మనుష్యుల యెదుట అగ్ని దిగివచ్చునట్టుగా గొప్ప సూచనలు చేయుచున్నది. కత్తి దెబ్బతినియు బ్రదికిన ఈ క్రూర మృగమునకు ప్రతిమను చేయవలెనని అది భూనివాసులతో చెప్పచు, ఆ మృగము ఎదుట చేయుటకు తనకియ్యబడిన సూచనల వలన భూనివాసులను మోసపరచుచున్నది.

నా పేరు కెన్నత్‌బీనో 24 సం॥ల నుండి విలియం బ్రాన్‌హాం గారి వర్తమానము కొరకు బేతేలు గుడారంలో నేను ఈ సువార్త కొరకు ఒక సేవకునిగా ఉన్నాను. నేను భిన్నమైన బోధ నెం:5 ను పరిశీలిస్తున్నాను. అనగా ప్రకటన 13:13 నేరవేరియున్నది నేడు భూమి మీదకి ఆకాశం నుండి అగ్నిని దిగివచ్చునట్లుగా చేయుచున్నది పోప్ మరియు అబద్ధపు అభిషిక్తులు అనునది.

నా సహోదరులారా ఇది ఒక భిన్నబోధ అని చెప్పచున్నాను లేఖనములు తప్పగా అనువదించబడినవి లేఖనములు గాని ప్రవక్త గాని ఆకాశం నుండి పోప్‌అగ్నిని తీసుకువచ్చునట్లుగా చెప్పలేదు అయితే ఇది అమెరికా చేయబోవునని దానిని గూర్చి ఒక ప్రవచనము ఆమె అనగా ఆమెరికా దేశము 1945 లో రెండవ ప్రపంచ యుద్ధ కాలంలో జపాన్ పట్టణాలైన హిరోషిమా, నాగసాకి పట్టణాల పైకి అణు బాంబులు ను జారవిడిచినపుడు అది నెరవేరినది.

ప్రకటన 13వ అధ్యాయం రెండు రకాలైన మృగాలును గూర్చి మాట్లాడం జరుగుతుంది. వాటిలో ఒకటి సముద్రం లో నుండి పైకి వచ్చునటువంటిది.

సూచనలు వెదికే వారి గూర్చి ప్రవక్త మాట్లాడునపుడు ఆయన వధువు కొరకు మాట్లాడుట లేదుగాని వాక్యమును వెదకక కేవలముసూచనలు, అద్భుతములు వెదకేవారి కొరకు మాట్లాడుచున్నారు.

" మీకేది ఇష్టమో అడుగుడి, మీకది అనుగ్రహించబడును.మీ కోరిక ఏద్దైననూ! యేసుక్రీస్తు యొక్క మాటలు నెరవేరుట మీరు చూడలేదా ?

ఓ, అది త్వరలో జరగబోవుచున్నది. అతి త్వరలో ఆ అభిషేకము జీవము గల దేవుని సమస్త సంఘమును కొట్టబోవు చున్నది. ఆమెఒక గొప్ప సజీవమైన సైన్యము వలే లేచును. రోగులు మాట మాత్రం చేత బాగుపడుదురు. గ్రుడ్డివారు చూచెదరు. చెవిటివారు వినెదెరు. మృతులు లేపబడుదురు మరియు దేవుని శక్తి ప్రపంచమును తాకును, జీవము గల దేవుని యొక్క సంఘము యొక్క శక్తితో ఇప్పడు మనము ఆ విధానము లోనికి వెళ్ళబోవుచున్నాము. (విలియం బ్రాన్హాం గారి యొక్క దర్శనములు -1950).

" ....... అయితే ఇప్పడు మనకు కావలసినది ఏమనగా పెంతెకోస్తు వద్దనున్న దేవుని యొక్క శక్తి జీవమును ఉత్పత్తి చేయుటకు ఆ అపోస్తులులు ఘడియలోనివశించినట్లు గానే "(రెండవ వైపునున్న దొంగ - 1956).

"......... దేవుడు తాను చేసిన క్రియలనే మరలా తన సంఘము లో కూడా చేయవలెనని కోరుచున్నాడు........ ఆయన ఎత్తబాటులోకి వెళ్ళినపుడు చేసినవాటినే తన సంఘము కూడా చేయవలెనని కోరుచున్నాడు...... అటువంటి సంఘము పునరుద్ధరణ శక్తితో సూచనలు మరియు అద్భుతములతో సుందరముగా లేచినపుడు దానిని చూచుటకు నేను జీవించి ఉండాలని నేను నిరీక్షిస్తున్నాను. (ఆయనమాట వినుడి-1960)

"కావున పైన చెప్పబడిన ఈ భిన్నమైన బోధను ఒక క్రీస్తు విరోధి సిధ్ధాంతముగా ప్రకటిస్తున్నాము. మీ యొక్క ఆత్మల రక్షణార్ధం మీరు మారుమనస్సు పొంది ఇటువంటి తప్పడు బోధనుండి తిరుగవలెను".

అంత్య కాలములో సాతానుని యొక్క ఉద్ధేశమేమనగా దేవుని యొక్క సంఘము శక్తి లేనిదిగాను, భిన్నమైన బోధనల తోను నిండి పోవలెనని. అప్పడు సాతానుడు దేవుని ప్రజలను, పాపం చేత, రోగములచేత, దెయ్యపు శక్తి చేత, దేవుని యొక్క రాజ్యమును బంధించి, జయించాలనేది వాడి యొక్క ఉద్ధేశ్యము. ఆరీతిగా వాడి యొక్క భిన్న బోధనలను గూర్చి మాటాలాడు వారెవరైననూ సాతాను చేత అబిషేకించబడి, వాని ఉరిలో ఉన్నారు (మారు మనస్సు పొందండి!)



"అయితే ఆ నిజవిత్తనం గూర్చి ఏమిటి ? మనము చెప్పిన రీతిగా అది జరగబోవుచున్నది, దేవుని యొక్క ప్రజలు ఈ కాలమునకు సంబంధించిన వర్తమానికుని ద్వారా మరియు సత్యవాక్యము ద్వారా సిద్దపడుచున్నారు. ఆమెలో పెంతెకోస్తు యొక్క సంపూర్ణత ఉండబోవుచున్నది. అయితే ఆ ఆత్మ ప్రజలను ప్రారంభంలోనికి (ఆదిలోనికి) తీసుకొని వెళ్ళబోవుచున్నది. అది యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడుగా ఉన్నది." (సంఘకాలముల గ్రంథము పేజి, 379)

"పెంతెకొస్తు వద్ద నున్న సంఘము తన స్వంతహక్కును కలిగియున్నది. అదేమనగా ప్రారంభముగా దేవుని యొక్క పవిత్రమైన వాక్యమును కలిగియున్నది. మరియు ఆమె దేవుని యొక్క ఆత్మ శక్తి ద్వారా మరియు పరిశుద్ధాత్మ యొక్క బయలుపరచబడిన ఆత్మ ద్వారా, సూచనలు, మరియు అద్భుతములను, చేయవలసియున్నది. (సంఘకాలముల గ్రంథము పేజి 67)

"అయితే పెంతెకోస్తు అనగా ఏమిటి ? అది అదేరకమైన గోధుమలను ఉత్పత్తి చేయటం మరియు ఆ గోధుములు పొలములోనికి వెళ్ళి, ఈ చివర దినములలో పరిశుద్ధాత్మ యొక్క బాప్తీస్మము ద్వారా, పెంతెకోస్తు యొక్క శక్తిని తీసుకొని రావలసియున్నది. ఓ, నమ్ముటకు అది ఒక గొప్ప విషయము మరియు దాని యొద్ద చూచుటకు." (పరిశుద్ధాత్మ ఎందుకొరకు ఇవ్వబడినది, పేజి 12)

"దేవుని వాక్యము ద్వారా మరియు ప్రవక్త వర్తమానము ద్వారా నేను నిరూపించినది ఏమనగా మనము ఏదేనుకు వెళ్ళగల ఒకే ఒక మార్గము ఏదనగా పెంతెకోస్తుకు ముందు వెళ్ళవలసియున్నాము. మనము పెంతెకోస్తుకు వెళ్ళనిచో శ్రమల కాలమునకు ప్రయాణమగుచున్నాము అనగా దేవుని యొక్క తీర్పుకు. దేవుని ప్రవక్త చెప్పిన దేమనగా గురుతును పొందుకొనండి లేనిచో నశిస్తారు. గురుతు అనేది నీ మీదకి రక్తము వచ్చినది అన్న దానికి సూచన మరియు నీవు దేవుని యొక్క ఉగ్రత నుండి తప్పించుకున్నావని అర్ధం.

దేవునికి ఒక కార్యక్రమమున్నది మరియు మీరు ఆ కార్యక్రమమునకు రావాలిసియున్నారు. **ఆ కార్యక్రమము నేడు భూమి మీద ఎక్కడో ఉన్నది. పెంతెకోస్తుకు తిరిగి వెళ్ళడానికి ఆ కార్యక్రమమును నీవు కనుగొనవలసియున్నావు. వారైతే గుఱ్ఱమునకు ముందు బండిని కట్టిరి.** కావున ఈ సిద్ధాంతమును భిన్న బోధగా నేను

ప్రకటిస్తున్నాను. మీరు మారుమనస్సు పొందవలసిన అవసరమున్నది సంఘము ఏదేనుకు వెళ్లటానికి ముందుగా పెంతెకొస్తుకు వెళ్లి పునరుద్ధరణ జరగవలసియున్నది. (ఏదేనుకు వెళ్లినపుడు అన్ని విషయములపైన అధికారము వచ్చును)

"దేవుని యొక్క ప్రజలు ఈ కాలపు వర్తమానికుని ద్వారా మరియు ఆయన తెచ్చిన సత్యవాక్యము ద్వారా సిద్ధమగుచున్నారు. ఆమెలో పెంతెకొస్తు యొక్క సర్వసంపూర్ణత ఉండబోవుచున్నది. మరియు ఆ ఆత్మ వారు ప్రారంభంలో ఏ రీతిగా ఉండిరో అదే రీతిగా ఆ ప్రజలను తీసుకువస్తున్నది. అదియే యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు. అది "యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు.

మరియు యోవేలు 2:23-26 చెప్పుచున్నట్లుగా సీయోను జనులారా, ఉత్సహించి మీ దేవుడైన యెహోవా యందు సంతోషించుడి, తన నీతిని బట్టి ఆయన తొలకరి వర్షమును అనుగ్రహించును, వాన కురిపించి పూర్వమందు వలే **తొలకరి వర్షమును, కడవరి వర్షమును మీకు అనుగ్రహించును.** కొట్లు ధాన్యముతో నిండును. క్రొత్త ద్రాక్షారసమును, క్రొత్త తైలమును గానుగలకు పైగా పొంగిపారును. మీరు కడుపారతిని, తృప్తి పొంది మీ కొరకు వింతకార్యములును మీ దేవుడైన యెహోవా నామమున స్తుతించునట్లు. నేను పంపిన ఆ మిడుతలను, గొంగళిపురుగులను, పసర పురుగులును, చీడపురుగులును అను నా మహాసైన్యము తినివేసిన సంవత్సరముల పంటను. మీకు మరలా నిత్తును. నా జనులు ఇక ఎన్నటికిని సిగ్గునొందరు.

ఇప్పడు ఇక్కడ చెప్పబడుచున్న దేమనగా దేవుడు చెప్పచున్నాడు మరలాఇచ్చెదను(లేక) పునరుద్ధరించెదను. లూథరు కాలము సంఘమును పునరుద్ధరించలేదు. అది ఒక సంస్కరణను ప్రారంబించెను. వెస్లీ కాలము పునరుద్ధరణను తీసుకొని రాలేదు. పెంతెకోస్తు కాలము పునరుద్ధరణను తీసుకొని రాలేదు. అయితే దేవుడే దానిని పునరుద్ధరించవలెను. ఎందుకనగా ఆయన తన వాక్యమును తృణీకరించలేడు. ఇది సంఘం యొక్క పునరుద్ధరణకాదు. ఇది దేవుడు సంఘమును ప్రారంభంలో నున్నటువంటి పెంతెకోస్తు వద్దకు తీసుకొని వెళ్ళను ఇప్పడు 25వ అధ్యాయం గమనించండి, మనకు పునరుద్ధరణ ఎందుకు అవసరమో ఆ వచనం చెప్పచున్నది



జన్మహక్కులు లేక పరాధీనము కాని హక్కులు అనగా ఇతరులకు మార్చలేనివి లేక ఇతరులు తీసుకోలేనివి అని నిఘంటువు యొక్క అర్థము.కావున ఈ హక్కు ప్రతీ విశ్వాసికి సంబంధించినది.

"ఆయనలో ఉన్న అదే ఆత్మ వారిలో కూడా ఉండును, వారు కూడా ఆయన చేసిన క్రియలే చేయుదురు మరియు పెంతెకోస్తు సంఘము కూడా ఎందుచేతననగా అదే ఆత్మ వారిలో ఉండును గనుక,మిగతా ఏ సంఘము కూడా అట్టి ఆత్మను కలిగి ఉండలేదు.కావున వారి ప్రదర్శనల కోసము వారు దేవునికి లెక్క చెప్పవలసినవారై యున్నారు. (సంఘకాలముల గ్రంథము,పేజి-250)

"యేసు చెప్పెను నాయందు విశ్వాసముంచువాడు...... నేను చేయు క్రియు లను కూడా ఆయన చేయును.ఇప్పడు చూడండి నాయందు విశ్వాసముంచువాడు అనగా ఒక నిజవిశ్వాసి నేను చేయుక్రియలు చేయును. గమనించండి ఇంకో మాటలో చెప్పాలంటే నా యందు విశ్వాసముంచు వాడు కూడా నా యొక్క లక్షణములతోను,పనులతోను నాతో గుర్తింపబడును అని అర్థం అతడు ఏమి చేసెనో అని కాదు గాని, ఆయన చెప్పినదేమనగా నేను నా తండ్రి పని చేయనిచో నన్ను మీరు నమ్మవద్దు మరియు తండ్రి ప్రవక్త లతో మాటాలాడియున్నారు మరియు ఆ మాటల ద్వారా ఆ ప్రవక్తలు గుర్తింపబడుచున్నారు కావున విశ్వసించువాడు కూడా వాగ్దానం చేయబడిన యేసును కూడా నాలో ఉన్నట్లు గానే అతని లో ఉండును. అయితే నేను క్రియలు చేయుచున్నాను గాని మీరు వాటిని నమ్మటం లేదు ........... (దేవుడు తన గుణలక్షణములు ద్వారా గుర్తించబడెను)

మనము ఇప్పడు దేనిని నమ్మవలసియున్నాము? పైన చెప్పబడిన భిన్నమైన బోధ నెం : 4 నా (లేక) దేవుని ప్రవక్తనా?

యోహాను :10:37 "నేను నా తండ్రి క్రియలు చేయనిచో మీరు నన్ను నమ్మవద్దు".

" నేను నమ్మచున్నదేమనగా జీవము గల దేవుని సంఘము ఇప్పడు అంతరిక్షము లోనికి కదులుచున్నది. ఓ ఇది అతి త్వరలో జరగబోవుచున్నది. ఇదిత్వరలోనే జరగబోవుచున్నది అప్పడుఆమె తన పాదములపై నిలువబడి జీవము గల మహాగొప్ప సైన్యము వలే లేచును అప్పడు రోగులు మాట పలుకగానే స్వస్థత నొందుదురు, గ్రుడ్డివారు చూచెదరు,చెవిటివారు వినెదరు,మరియు మృతులు లేపబడుదురు. ఎందుకనగా దేవుని యొక్క శక్తి సర్వప్రపంచములో ఉన్న జీవము గల దేవుని సంఘమును తాకును మనము దానిని త్వరలో సమీపింపబోవు చున్నాము. "(ఈ పర్వతముతో మాట్లాడుము, పేజి-59)

యేసుక్రీస్తు యొక్క ప్రారంభపు బోధనలను లేక అపోస్తులులు బోధ యొక్క బోధనలను కలుపుటకు లేక తీసివేయుటకు దేవుడు ఏ ఒక్క వ్యక్తి కి అధికారం ఇవ్వలేదు.క్రీస్తు గాని లేక అపోస్తులులు గాని లేక ఏడవ సంఘకాలపు వర్తమానికుడు గాని సంఘము ఇక ఎన్నడూ అద్భుతములును, సూచనలును, గూర్చి చూడనవసరం లేదు అని చెప్పలేదు.అయితే భిన్నసిద్ధాంతములకు విరుద్ధముగా సువార్తలన్నియు చెప్పచున్నవి.

ఎవడైననూ నన్ను ప్రేమించునట్లైతే నా ఆజ్ఞలు (మాటలు) గైకొనుదురు.మరియు నా తండ్రి అతనిని ప్రేమించును.మరియు మేము అతని యొద్దకు వచ్చి అతనితో కలిసి నివాసం చేసెదము.దేవుని వాక్యముతో విశ్వాసులు నిలిచియున్నంతకాలము వాగ్ధానములన్నియు వారి సొత్తు.

II వ కొరింధి: 13:8“ ప్రేమ శాశ్వతకాలముండును. ప్రవచనములైననూ, నిరర్ధకములగును, భాషలైనను నిలిచిపోవును. జ్ఞానమైన నిరర్ధకమగును.

విషేషముగా ప్రవచనవరమును అపేక్షించుడి. I వ కొరింధి:14:1 “ప్రేమ కలిగియుండుటకు ప్రయాసపడుడి ఆత్మసంభంధమైన వరములను ఆశక్తి తో ఆపేక్షించండి.

I వ కొరింధి “12:31 కృపావరములలో శ్రేష్టమైన వాటిని ఆశక్తి తో అపేక్షించుడి. ఇదియు సర్వోత్తమమైన మార్గమును మీకు చూపుచున్నాను”

పౌలు గారి యొక్క కోరిక ఏమనగా కొరింధి సంఘ విశ్వాసులు ఎటువంటి కృపావరములు కలిగి లేకుండగానే ప్రభువైన యేసుక్రీస్తు యొక్క రాకడ కోసం ఎదురు చూస్తున్నారు.

I వ కొరింధి 1:7 “గనుక ఏ కృపావరమునందును లోపము లేక మీరు మన ప్రభువైన యేసుక్రీస్తు ప్రత్యక్షత కొరకు ఎదురుచూస్తున్నారు.

అదియే మెుదటి సంఘకాలపు వర్తమానికుడు మరియు అపోస్తులుడైన పౌలుగారు చెప్పచున్నది మరియు చివరి సంఘకాలము మరియు ఏడవ సంఘకాలపు వర్తమానికుడు మలాకి :4:5&6 చెప్పచున్న దానిని మనము ఇప్పడు విందాము.

“ పెంతుకోస్తు వద్ద గల ఆ యొక్క సంఘము కలిగిఉన్న తన స్వంత హక్కులేవనగా దేవుని యొక్క పరిపూర్ణ వాక్యమును కలిగియున్నది మరియు ఆత్మ యొక్క శక్తిని కలిగి పరిశుధ్ధాత్మ యొక్క బలము, సూచనలు మరియు అద్భుతములును ప్రదర్శించగలిగినది (“సంఘకాలములు-పేజి.60”).



మిడుతలను, గొంగళి పురుగులను, పసర పురుగులను, చీడపురుగులను దానిని తినివేసినవి.

అయితే ఆ చెట్టు యొక్క వేరు మరియు మొద్దు మాత్రమే మిగిలి పోయెను. ఇప్పడు మనకు చెప్పబడినది ఏమనగా ఈ కీటకములన్నియు ఒకటే గాని వివిధ దశలలో తినివేసినవి. అది వాస్తవం. వారు సంఘకాలముల గుండా సంస్థలలోను, శాఖలలోను మరియు తప్పడు సిద్ధాంతములు ద్వారా క్రీస్తు విరోధి ఆత్మగా బయలుపరచబడ్డారు. మరియు ఆ దయనీయమైన చిన్నవేరు మరియు మొద్దు మాత్రం పునరుద్ధరింపబడవలయును. **దేవుడు ఒక నూతన సంఘమును నాటడం లేదు గాని దేవుడు ఆయన యొక్క ప్రారంభపు విత్తనమయిన, నాటిన సంఘమునకు మరలా మనలను తీసుకువెళ్ళుచున్నాడు. (సంఘ కాలముల గ్రంధము - పేజి, 379, 380)**

ముందు మనము పెంతెకోస్తుకు తిరిగి వెళ్ళవలసియున్నది, అది ఇప్పటికే ఆలస్యమైనది. (సంఘకాలముల గ్రంధం - పేజి.89).

## భిన్నమైన బోధ నెం : 4

"సంఘము అద్భుతములను సూచనలను గూర్చి చూడనవసరం లేదు అయితే దైవ ప్రేమ ఉంటే సరిపోతుంది. ఎందుకనగా వరములు విఫలం కావచ్చును గాని ప్రేమ విఫలం కాదు."

నాపేరు సామ్యేల్ జోన్స్ నేను నీతిని బోధించే బోధకుడను మలాకి 4:5 & 6 నెరవేర్పు అయిన ప్రవక్త మరియు దేవుని సేవకుడు మన ప్రశస్త సహో॥ విలియం బ్రాన్హాం గారి ద్వారా తేబడిన అంత్యకాల వర్తమానము యొక్క బలమైన విశ్వాసిని. నేను నాలో ఉన్న సమస్తము తో ఈ యొక్క సత్యము కొరకు రక్షణ గా నిలువబడెదను.

నేను ఇప్పడు ఇచ్చట భిన్నమైన బోధసంఖ్య:4 అయిన సంఘము అద్భుతములను, సూచనలను గూర్చి చూడనవసరం లేదు అయితే దైవ ప్రేమ ఉంటే సరిపోతుంది.ఎందుకనగా వరములు విఫలం కావచ్చును గాని ప్రేమ విఫలం కాదు." దీనిని తప్పడు బోధగా నిరూపించబోవుచున్నాను.

ఈ భిన్నమైన బోధను ఎత్తి చూపటానికి నేను తీసుకున్న ప్రవక్త మాటలు ఏవనగా హెబ్రీయులకు వర్తమానం నుండి, అధ్యాయం-7 భాగము-1 జెఫర్సన్‌విల్, అమెరికా 1957, మరియు 1 వ కొరింథి 15:8 లేఖనము.

పైన చెప్పబడిన భిన్నమైన బోధ తెలియజేయుచున్న దేమనగా ప్రభువైన యేసుక్రీస్తు యొక్క అంత్యకాలపు సంఘము అద్భుతములు, సూచనలు గూర్చి ఈ దినము వెదకనవసరం లేదు.ఎందుకనగా అవి అవసరం లేదు.ఈ సిద్ధాంతమును లేక, ఈ నిబంధనను అంగీకరించటమనగా దేవుని వాక్యమును అవిశ్వాసపడటమే. అది దేవుని నుండి వచ్చినది కాదు గాని మోసపూరిత మైనది మరియు తప్పైనది మరియు ఏదేను తోటలో దీని యొక్క ప్రారంభమున్నది.

ఈ సిద్ధాంతము ప్రజలను బంధీగా ఉంచుతుంది మరియు వారి యొక్క ఆత్మలను నాశనం చేస్తుంది. ఈ సిద్ధాంతము వెనుకనున్న ఆత్మ ఏదనగా మార్కు 8:15 లో యేసు హెచ్చరించిన సంఘపు ఆత్మయై ఉన్నది.

మార్కు :8:15 "పరియ్యుల పులిసిన పిండిని గూర్చియు హేరోదు పులుసిన పిండిని గూర్చియు జాగ్రత్త పడుడని వారిని హెచ్చరింపగా."



మత్తయి :16:6" అప్పడు యేసు-చూచుకొనుడి,పరిశయ్యులు, సద్దూకయ్యులు అను వారి పులిసిన పిండిని గూర్చి జాగ్రత్త పడుడని వారితో చెప్పెను."

ఈ సిద్ధాంతము వాక్యమునకు నిలబడలేదు ఇది యేసుక్రీస్తు ద్వారా గాని అపోస్తులులు ద్వారా గాని ప్రోత్సహించబడలేదు.ఇది లేఖన విరుద్ధం. దేవుని యొక్క విధిని నెరవేర్చుటకు మాత్రమే దేవుని సంఘము పిలువబడినది.ఆయన చిత్తమే ఆమె విధి

మార్కు : 16:15:17 "మరియు- మీరు సర్వలోకమునకు వెళ్లి సర్వసృష్టి కి సువార్త ప్రకటించుడి. నమ్మి బాప్తీస్మము పొందినవాడు రక్షించబడును. నమ్మనివానికి శిక్ష విధించబడును. నమ్మిన వారి వలన ఈ సూచకక్రియలు కనబడును, ఏవనగా, నా నామమున దయ్యములను వెళ్లగొట్టుదురు, క్రొత్త భాషలు మాట్లాడుదురు.పాములను ఎత్తిపట్టుకుందురు,మరణకరమైనదేది త్రాగిననూ వారికి హాని చేయదు, రోగుల మీద చేతులునుంచినపుడు వారు స్వస్థత నొందెదరని వారితో చెప్పెను".

సాక్ష్యమిచ్చుటకు మరియు సువార్త ను ప్రదర్శించుటకు సంఘము అధికారము తో పంపబడినది. యేసు ప్రారంభించిన విధిని సంపూర్ణ శక్తి తో అదేవిధముగా వెళ్లమని తన శిష్యులకు విడిచిపెట్టెను.

మత్తయి : 28:18&19 "అయితే యేసు వారి యొద్దకు వచ్చి పరలోకమందును,భూమిమీదను నాకు సర్వాధికారము ఇయ్యబడియున్నది.కాబట్టి మీరు వెళ్లి, సమస్తజనులను శిష్యులుగా చేయుడి, తండ్రియొక్కయు, కుమారుని యొక్కయు పరిశుద్ధాత్మయొక్కయు నామములోనికి వారికి బాప్తీస్మమిచ్చుచు .........

యేసుక్రీస్తు యొక్క సంఘము యేసు దేనినైతే విధి నిర్వర్తించారో దానినే చేయుటకు పంపబడినది.యోహాను :17:18 "నీవు నన్ను లోకమునకు పంపిన ప్రకారము నేనును వారిని లోకమునకు పంపితిని."

యోహాను :14:12 " నేను తండ్రి యొద్దకు వెళ్ళుచున్నాను. గనుక నేను చేయు క్రియలు నాయందు విశ్వాసముంచువాడును చేయును, వాటికంటే మరి గొప్పవియు అతడు చేయునని మీతో నిశ్చయముగా చెప్పచున్నాను"